శ్రీరస్తు.

# సర్వలక్షణసారసంగ్రహము

ఇది

చిత్తూరుజిల్లా మొంటు జిల్లాస్కూలుల యాంధ్రపండితులకు

శ్రేష్ఠులూరు కుప్పుస్వామయ్యంగారిచే

గ్రంథింపఁబడియె.

ప్రచురణ:

వేంకటరామండ్ కో.,

ఎడ్యుకేషనల్ పబ్లిషర్సు, బెజవాడ.

ముద్రణకర్తలు.

ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాల, బెజవాడ.

1929

All rights reserved.]

[వెల 8 అణాలు.

494.827'5
L 7759
31808

TO

M. R. Ry

A. RAMACHENDRA IYAH GARU,

*Head Master, Government Zillah School,*

*CHITTUR.*

THIS LITTLE VOLUME

IS

MOST RESPECTFULLY DEDICATED

BY

THE AUTHOR.



శ్రీ వెలయు నాంధ్ర భాషా
పృథ్వీన్యుడ శేషనామ భాసురుడను బి
ల్లా విలసచ్చిత్పురి వి
ద్యావరశాలాగ్ర పండితాఖ్యుడ సుకవిన్.

# పీఠిక

ఈ గ్రంథమును రచియించినవారు మా గ్రామమైన కట్టమంచికి పురోహితులుగా పూర్వముండిన శ్రేష్ఠులూరు కప్పనయ్యంగార్లు. వీరి నామాంతరము శేషాచార్యులు. వీరు 1894 వ సంవత్సర పర్యంతమున స్వర్గస్థులైరి. అప్పటికి వీరి వయస్సు దాదాపు 85 ఏండ్లని ప్రసిద్ధి. వీరిని నేను స్వయముగ చిన్నప్పటినుండియు ఎఱుఁగుదును. వీరివద్ద మూఁడేండ్లు సైన్యాలులో విద్య నేర్చుకొంటిని. ఆదియును గాక ఒక యూరి వారమైనందుననను, మాయింటి పురోహితులు గనుకను, నా తండ్రిగారైన సుబ్రహ్మణ్యారెడ్డిగారికి స్నేహితులుగాఁ బ్రవర్తించుచున్నందుననను, పుట్టిన నాటఁగోలె వారి నెఱుంగుదు ననుట నిజస్థితి. నాకు నామకరణమును జేసినవారు ఈ కప్పనయ్యంగార్లే యని నాతల్లిదండ్రులు నాతో నుడివెడువారు.

వారింటికి మాయింటికిఁగల సంబంధము పరిచరణ పాత్రమును. నా ముత్తాతగారు కట్టమంచి రామలింగారెడ్డి. నా యొక్క ఫాలపట్టికయందలి యొకానొక చిహ్నము భావి పాండిత్య సూచక మని గ్రహించి కప్పనయ్యంగార్లు నాముత్తాతపేరు నాకిడిరట!!

ఆముత్తాతగారు గొప్ప విద్వాంసులు. సంస్కృతాంధ్రంబుల రెంటను పద్యగద్యంబులు. కవులు. వారు రచించిన

భాస్కర శతకాదికృతులను మదనపల్లెలో నా తమ్ముఁడైన భాస్కరరెడ్డియొక్క తనికీకింద ముద్రింపించుచున్నవాఁడను. ఈరామలింగారెడ్డిగారు కుప్పనయ్యంగార్లకు సంస్కృతాంధ్ర విద్యలను, కొసరుగ జ్యోతిషమును బోధించిన గురువులు. కుప్పనయ్యంగారి యొక్క సంతతి అల్పాయుష్యమై గతించి నందున, నేను ఆయింటివారి కెవ్వరికిని గురువుననుట తటస్థించినది కాదు. లేకున్న నాయందు గుణములేకున్నను, ఆచారము పరికారము ఆ కార్యము నడచినట్లు పురాణము గల్పింపఁబడి యుండును.

ఒకానొకప్పుడు నేను రెండవఫారములో చదువుచుండిన కాలమున సహపాఠియైన బ్రాహ్మణబాలకుఁడొక్కఁడు రెడ్డివంశమును హేళనముచేయుచు మాజిల్లాలో వాడుకగానుండు "రెడ్డి మడ్డి, సారాయి బుడ్డి" యను నిందావాక్యమును బహిరంగముగ నుడివెను. పాలసుఁడ నగుట నేను పంతుల వారితోఁ జెప్పితిని. కుప్పనయ్యంగార్లు అగ్రీవాపరవశులై ఈ కాలపు అనాచార పూరితులైన బ్రాహ్మణులను చెడఁదిట్టి మాయింటియొక్క సాంప్రదాయమును వెల్లడించుచు, తమ గురువులైన మాముత్తాతగారి స్తుతిని దీర్ఘముగఁ జేసి, తన యొక్క గురుప్రభులమును తూలనాడినందులకు శ్రీనివాసాచారిని అనరానిమాట లనిరి. ఆసందర్భములో ఈ సంగతిని దెలిపిరి. ఒకానొకప్పుడు గొప్పవానలు కురిసి మళ్ళంతయు

రొంపిగానున్న కాలమున తాను బురదలో దిగఁబడి కాళ్లెత్తఁ జాలక చిక్కఁవడియుండఁగా గురువులు రామలింగారెడ్డిగారు గనిమమీద పోవుచుండుటఁ జూచి, సాహాయ్యముఁ జేయ రమ్మనఁ బ్రార్థించిరట. ప్రార్థన ఆ తొందరలో వ్యాకరణ విరుద్ధమైన వాక్యముగా నున్నందున, మాతాతగారు కోపగిం చుకొని, దానిని దిద్ది పునశ్చరణ చేసినచే గాని సహాయము చేయ నని భీష్మించుకొనగా కుప్పనయ్యంగార్లు క్షమాపణ వేడి సంస్కరించి వల్లించిరట. ఆనాటి శిక్షాక్రమములు నేడు చెల్ల కుండుట చూడఁగా కలియుగమే మేలని యనిపించెడును.

మా అవ్వగారైన జ్ఞానమ్మగారు చనిపోయినప్పుడు మాయింట గోదానము గ్రహించి, చాలనేపు మమ్మెల్లరను వారు ఓదార్చుట నిన్న నడచిన వృత్తమట్లు నాస్మృతిలో స్పష్ట ముగా నున్నది.

మాతండ్రిగారు "భారతసారరత్నావళి" "భాగవత సార ముక్తావళి" యను గ్రంథముల కోర్కిఁకరించి వ్రాచురించు పప్పుడు కుప్పనయ్యంగార్లును తోడ్పడిరట. తోడ్పాటు ఎక్క వగాకున్నను ఒక్కయూరివా రగుట తాను పరిమళించినట్లు మాతండ్రిగారు వ్రాసియున్నారు. పూర్వము గ్రామస్థులు అవిభక్తకుటుంబము లట్లుండెడివారు. ఇప్పటివలె మనహిందూ సంఘము విచ్ఛిత్తిలఁ దాల్చియుండలేదు.

అప్పనయ్యంగారికి ఒక్కడే కుమారుడు రంగసామి. అతను ఇరువదియైదేండ్లకే చనిపోయెను. అతనికి కొడుకు ఒక్కడే కృష్ణసామి. అతడు దార్భల్యశరీరి. అవివాహితుడై పదునాలేండ్ల కంతయు కాలధర్మము నొందెను. ఇట్లు అప్పనయ్యంగారి సంతతి నిశ్శేషమాయెను.

ఈగ్రంథకర్త ఇప్పటి సామాన్య తెలుగు పండితులలో గణింపఁదగినవాడు కాడు. మంచి భూస్వామి. మంచి ఆదాయము తెచ్చెడు పౌరోహిత్యము వహించినవాఁడు. జ్యోతిర్విద్యా విశారదుఁడనియు ప్రసిద్ధిగాంచినందున నానాజనులు వీని ఆశ్రయించుచుండెడివారు. తనయింట నాకుఁదెలిసిన యిరువురు బాలురకు భోజనాది సత్కారము లుచితముగ నడపి విద్యావ్యాసంగమునకు అనుకూల్యము లేర్పరచియుండెను. అందొక్కఁడు ఆయిదుమైళ్ళ దూరములోని చెరుకూరు గ్రామవాసియగు కమ్మవంశస్థుఁడు. కట్టమంచికి చిత్తూరునకు దూరము రమారమి ఒక్కమైలు. స్కూలునకు రెండెద్దుల బండిలో పోవువారు. (నాతండ్రికిని రెండెద్దులబండి ఆచారము, ఒంటెద్దు బండినెక్కుట శూద్రమని, పాపమని వారిమతము.) వీరిబండిని తోలువాఁడు వీరవలెనే మిక్కిలి వృద్ధుఁడగు చిన్నయ్య యను వల్లెవాఁడు. యజమానుఁడును, పనివాఁడును సదా పరస్పర వాగ్యుద్ధము చేయుచుండెడివారు. అయినను వారికి ఒండొరుల యెడల అసాధారణమైన ప్రీతియుండె నని వేఱుగ చెప్పవలెనా?

కుప్పనయ్యంగార్ల ఉపాధ్యాయత్వమువలె ప్రసిద్ధి వహించిన గురుతనమును మాజిల్లాలో ఒక్క శ్రీతిరువేంగడ సామి నాయుడుగారు తప్ప ఇం కెవ్వరు గడించి యుండలేదు. "చిత్తూరి పులి"యని బిరుదుగాంచిన తిరువేంగడసామి నాయుడును, కుప్పనయ్యంగార్లను జనుల స్మరణలో నేటికిని పచ్చగ పదిలముగ నున్నారు. "నీవేమి కుప్పనయ్యంగారా" అని ఆక్షేపించిన యెడల "అంత గొప్ప విద్వాంసుడవా" యని ప్రశ్నరూపమైన తిరస్కారము. "ఏమయ్యా కుప్పనయ్యంగార్లవలె మాట్లాడుచున్నావు." అనిచెప్పిన అతిశయోక్తులు ముఖస్తుతులు బాగుగకలిపి చందన మలదుతున్నా వని భావము. వీరి వద్ద నేర్చికొని స్కూలుపండితులైన వారినంఖ్య మిక్కిలియు పెద్దది. నామట్టుకు నాసాహ్య మిచ్చుచున్నాను. కుప్పనయ్యంగార్లను వారియవంతరము పండితులుగావచ్చిన వేంకటకృష్ణ మాచార్యులను నేర్పినదానికైన ఎక్కువ నేను కాలేజీకి వెళ్ళిన తరువాత నేర్చుకో లేదు. అనగా కాలేజీ పంతులు చెప్ప లేదనికాదు - నేను నేర్చుకోలేదు. ఆవచ్చినదానితోనే నాభాషాయాత్రను గడుపుచున్నాను.

వీరు దాదాపు 1886 వ సంవత్సరములో పింఛనుమీద ఉద్యోగనివృత్తిని గడించిరి. 1889 వ సంవత్సరములో నర్మాదు హైస్కూలునకు పోటీగా "నేటివ్ హైస్కూలు"ను దాక్షిణాత్య బి. ఏ. లు ముప్పురు నెలకొల్పిరి. కుప్పనయ్యంగారి

యొక్క ఆకర్షణమాహాత్మ్యమును గ్రహించి, వారు వీరిని నేటీవ్ హైస్కూలులో ఆంధ్రోపాధ్యాయులుగా నియమించిరి. గవర్నమెంటుస్కూలు ఖాలీపడుటకు ఆరంభించెను. అదిచూచి గవర్నమెంటువారు 1890 వ సంవత్సరములో వీరిని మఱల హైస్కూలు ఉపాధ్యాయులుగా గ్రహించిరి. వీరు రావడము నేటీవ్ హైస్కూలు పోవడము ఏకకాలాంశములు.

అప్పుడు వయస్సు, వీరికి రమారమి 80 ఏండ్లు అని వదంతి. మిక్కిలి పొడుగైన మనిషి. దాదాపు ఆజు అడుగుల పొడుగు. నిమ్మపండువంటి మనోహరమైన చాయ. శ్వేత వస్త్రుడు. వండ్లులేకున్నను ఉచ్చారణ స్పష్టముగ నుండును. గంభీరమైన కంఠనాదము. సాధారణముగ అత్తరు వేసిన పూసుకొని క్లాసునకు వచ్చును. "వీఁడండీ మీక్లాసు ఎంత మంచివాసనగా నున్నది." అని యొకప్పుడు నేను పొగడఁగా "బాలులారా, మాతృభాషయొక్క పరిమళము సుమండీ! మీ యింగ్లీషు.....పోలె దుర్గంధపూరితము కాదు."అని సింహం నవ్వ నవ్వినారు. వీరిమాటలనేకములు అనభ్యములు. అయి నను ఎవరికి కోపమురాదు.

వీరిక్లాసులో ఇంగ్లీషుమాట లేమాత్రము వలుక కూడ దని ఆజ్ఞ. ఎవరైన తెలియక పలికిరో వారితల్లియొక్క పాతి వ్రత్యమునకు వచ్చిన భంగము చెప్పరాదు. తానుమాత్రము ఆగ్రహపరవశత్వములో " On the Bench ఆన్ ది బెంచ్"

అని శిక్షించును. అది తప్ప వేరు ఇంగ్లీషుముక్క వీరు వాకు చ్చుటనేనెఱుంగను. "Home exercise" అనగూడదు. గైహిక మనవలయును. "Dictation" అని పొరబాటున చెప్పిన యెడల మాకులస్త్రీలు కులటలగుట తప్పదు. ఉక్తలేఖన మని దానిపేరు. వారమునకు మూఁడుపర్యాయములు, పర్యాయమునకు పదినిమిషముల చొప్పున కఠినపదముల ఉక్తలేఖనము వ్రాయించుట వారిపద్ధతి. అందు మాకు ప్రాణకంటకములైన పదములివ్వి. త్ర్యింబకశాస్త్రి, అవాజ్మానసగోచరుఁడు; పయఃకాంతి; యశఃపాళి, శత్రుశిక్షుఁడు; కఱి (బండిఱారా వెధవా) కంపడు; (కడుపులోనున్న ఉండే వత్తు ఱా రా గొడ్డుకొడకా) ఇత్యాదులు. వారమున కొకపర్యాయము "గైహికము." ఇంటిలో వ్యాసములు వ్రాసి చూపించువారి సంఖ్య అల్పము. పంతులవారి అగ్నిహోత్రము అఖండము.

వీరు హైస్కూలులో పునఃప్రవేశము చేయునపుడు నేను మొదటి ఫారములో విద్యార్థిని. వీరివద్ద నే జదివినది మూఁడేండ్లయినపిదప పనినుండి పునర్నివృత్తి నవలంబింపవలసిరి. ఆమూఁడేండ్లు చదివినది ఒక్కపుస్తకమే. నలోపాఖ్యానము. అయిన నెట్టిచదువు? వ్యుత్పత్త్యర్థములు, నానార్థములు, సంధులు, వ్యాకరణము, సమాసములు, ఛందస్సు, అలంకారములు, మొదలగు నంశములన్నియు సర్వంకషముగ బోధించిరి. ఈసర్వలక్షణ సారములోని విషయము లన్నియు

నలోపాఖ్యాన ప్రియుక్తముగను సరసముగను మనమున నాటి వికసించునట్లుఁ జేసిరి.

కుప్పనయ్యంగార్లకు తమశిష్యులయందు ప్రీతి అమితము. తాను మాత్రము మమ్ముఁ చెడఁదిట్టవచ్చును. ఇంకెవ్వరు మాజోలికి రాఁగూడదు. ఇంకెవరివల్ల మాకు నేయిబ్బందియుఁ గలుగఁగూడదు. తుదకు పరీక్షల కర్రిమములు నయితము మాయందుఁ జెల్లరాదు.

ఆకాలమున సాంవత్సరిక విచారణకు వచ్చువారు "మిల్టన్" అను ఆంగ్లకవీశ్వరునకు వ్యాఖ్యానకర్తలైన బ్రాడ్షా యను దొర. అతఁడును మిక్కిలివృద్ధుఁడు. ఈయిరువురి మునలి వాటికిని ఒకరిభాష యొకరికి తెలియకపోయినను సఖ్యము సంపూర్ణము. ఒకరి నొకరు చూచి చిరునవ్వులు ప్రయోగించుకొందురు. ఇంతకన్న నెక్కువ సంబంధము వారి కసాధ్యమైవయిూప్సితము. ఆబ్రాడ్షాదొరగారితో తెనుఁగుక్లాసుల తనికికి వచ్చువారు జానకిరామయ్య అను నబ్ ఆసిస్టాంటు ఇన్స్పెక్టరు, బ్రాహ్మణుఁడు. తెలుఁగు తెలిసినట్లు నటించువాఁడు. జానకిరామయ్య యున్న మా కుప్పనయ్యంగారికి నరిపడదు.

"ఏమండీ. శుద్ధవెధవ. ఓ అంచే నా రాని...కొడుకు. నాగరగతి పరీక్షించడమట. బాలులార్రా, ఆ వెధవను జూచి భయపడ వద్దండి. వాడు వ్యాకరణసూత్రాలు అడుగును మీకు తెలిస్తే తెలుగు సూత్రాలు చెప్పండి. మీకు తెలియ

కుంటే ఈసంస్కృత సూత్రీములలో మీకు అప్పుడు తట్టిన దాని నేదైన నొక్కదానిని ధైర్యముగఁజెప్పి గంభీరముగాఁ గూర్చొనుఁడు జ్ఞప్తియున్నదా—కొడుకులారా "అకస్సవర్ణే దీర్ఘఃఁ" "ఆదేఙ్గుణఃఁ" "వృద్ధిరాదైచ్" వల్లించండి. ఇంకా గట్టిగా వల్లించండి. బాగాజ్ఞప్తియున్నదా. ఏదైనా చెప్పివేసి కూర్చోండి. నిలువబడి యుండకూడదు. తెలిసిందా—కొడుకులారా" ఈరీతిని రంగము సిద్ధముచేయఁ బడియుండును. జానకిరామయ్యగారి పరిషేశము పొడుగుమనిషి, ఎట్టిరంగు, జరీ తలపాగా. గర్వపుచూపులు. అదలింపుమాటలు. వచ్చినదే వైయాకరణత్వము ప్రకటింపఁబూనును. "విచ్చెంగలువలు" సూత్రీ మేమి రాధాకృష్ణయ్యా జెల్దీచెప్పఁ. రాధాకృష్ణయ్యకు తెనుఁగులో శక్తి రక్తి పూజ్యము. "ఆదేఙ్గుణఃఁ" అని కేకవేసి గుబాలున ప్రక్కనుండే బాలునిపైఁగూర్చుండను. "ఎంత బాగా చెప్పినాఁడండీ! జవాబంటే అట్లుగదాయుండవలయును. ఆహా! ఆహా! పఱిపైన సూత్రీము. సంస్కృతశక్తిని చెప్పినాఁడు, చూచితిరా జానకిరామయ్యగారూ నాబాలుని ధోరణి" అని కుప్పనయ్యంగారు జయధ్వానములుచేసి బిగ్గరగా నవ్వుదురు. పాపము జానకిరామయ్య యేమి చేయఁగలఁడు? మహావిద్వాంసులు మెచ్చుకొనిరి. తనకా తలయిది తోఁక యిది యని తెలియదు." అవునండి. మీబాలురు బాగా ఉత్తరమిచ్చుచున్నారు." అని, కొంతసేపు 'ఆదేఙ్గుణఃవృద్ధిరాదైచ్'

అకస్మవర్ణకేదీర్ఘ' లను ఆలకించి ఆందోళన చెంది వెళ్ళుచుండెడువారు. జానకి రామయ్యగారు క్లాసువిడిచిపెట్టినదేచాలును. మావంతులువారి దుర్భాషా ప్రయోగములు మామీఁద జడివాన కురిసినట్లు పడకపోవు.

పరీక్షానమయములో వీరిని సూపరింటెండెంటుగా పెట్టిరేని ప్రతివాఁడు ఎట్లావ్రాయుచున్నాఁడో యని చూచిచూచి, సదుత్తరముల సలహాలు విచ్చలవిడి వారి చెవిలో ఊదుచు తిరుగుచుందురు. చక్కఁగా ఉత్తరములు . వ్రాయువాని కాగితములు తీసికొని మొద్దన్నల బల్లమీద రహస్యముగాఁ బెట్టి, "సఖులు త్వరలో తీయరా.....కొడకా" యని సహాయము చేయుటయుఁ గలదు. ఈవిషయమై వీరితో ఏ హెడ్ మాష్టరును పోరాడి గెలువఁజాలఁ డాయెను.

"ఏమండి వెధవపరీక్షలో నాబాలుపు ఫెయిల్ అవ్వతూవుంటే నేనూరక చూచుకొని యింటానా యేమి? ప్యాసైన వెనుక వాణి దిద్దుకొంటాము." ఉత్తలేఖనములో వచ్చే చిక్కులు రఱులు, శనలు, "నేను మూఁడుమార్లు చదివితినంటే లుండి ఱ, శవర్గము.....కొడుకులారా! మామూలు రెండుమార్లు చదివితినంటే సాధారణమైన ర, సకారమున్న, భద్రం వెధవలారా" అని సూత్రీకరిత్వము చేయును. మా హెడ్డుమాస్టరులలో అగ్రగణ్యు లనఁదగినవారు భాష్యం అయ్యంగార్లు, అరవ ఆయన, శిక్షావద్ధతులలో పారంగతుఁడు.

ంచివారు. మర్యాదపరులు. శిక్ష కొంతవఱకు కఠినము. సర
ముకాదు. మేమెప్పుడైన శ్రీమతీర్థయాత్రకు ఆటవిడుపు
ఇవ్వుమని తుప్పనయ్యంగార్లతో మొఱపెట్టుకొంటిమేని,
అలాగే. రేపు సెలవిప్పిస్తాను" అని చెప్పి తక్షణమే ఆమఱు
నాడు మహాగొప్ప వ్రతదినమనియు, బాలురకు సెలవిచ్చుట
సంప్రదాయమనియు, హెడ్డుమాస్టరువారితో జెప్పి రజాగోరు
కును. తుప్పనయ్యంగారి యందలి గౌరవభావమున జేసి, భా
స్యంగార్లు ముసిముసి నవ్వుతో అంగీకరింతురు. ఇట్టివి తుప్పన
య్యంగారి పక్షపాతలీలలు.

1893 వ సంవత్సరములో పనినుండి పునర్నివృత్తి గాం
చిరి. పాపము అంత్యవర్షములు మనస్సుఖపూరితములు గాక
పోయెను. జీవనమునకు కష్ట మేమాత్రమునులేదు కాని, మను
మడు చచ్చుటవలన తనకు మతిభ్రమణము తటస్థించినది. నా
తండ్రి మొదలగు స్నేహితులు సఖులుగా నుండినను వృద్ధత కత
మునను సంతానక్షయము చేతను చిత్తము శిథిలమైనట్లు ఒక
సంవత్సరముండిరి. అప్పటికిని తమ దానధర్మముల నన్నింటిని
యథారీతిగా నడిపెడువాఁడు. పిమ్మట, 1894 వ సంవత్సర
పూర్వాంత్యమున గ్రామస్థులందఱు పరివేష్టించి పరివేదన జెందు
చుండగా పరమపద సౌఖ్యమును స్వీకరించిరి.

వీరికి పరవస్తు చిన్నయ్యగారితో పరిచయముండెనని
వదంతి.

వీరు రచించి ప్రచురించినది ఈ ''సర్వలక్షణసారసంగ్ర హ'' మొక్కటియ. దీనిరచనలో ఇంగ్లీషువిద్యను గడించినవార గు శ్రీ పరమాత్ముని నరసింహాయ్యగారు తోడుపడిరి. ఇందు ఇం గ్లీషు పదములు సంపూర్ణముగను, వర్ణీకరణము విషయానుక్ర మణము కొంతమట్టునను పరమాత్ముని నరసింహాయ్యగారికి చెందవలసిన ఋణమని తోచెడిని. గద్యరచనను గూర్చి చర్చించియుండు వ్యాకరణములు మన భాషలో అంతగాలేవు. అనక్కత్తు గ్రంథములనెల్ల కువ్వనయ్యంగారి సర్వలక్షణసార సంగ్రహము ఆద్యము. వ్యాకరణమునకు వచనరచనాకళను అంటుగట్టిన వారిలో వీరు ప్రథములు.

రెండు నెలలక్రిందట శ్రీ పరమాత్ముని నరసింహాయ్య గారును స్వర్గస్థులైరి.

ఇది నిజముగా సర్వలక్షణసారసంగ్రహము. కూచి మంచి తిమ్మకవి గ్రంథమును వీరు చూచిరైన వినిరైన నుండనట్లున్నది. కావున గ్రంథముయొక్క నామకరణము ఆకస్మిక అనుకరణమకాని వేఱుకాదు. మొదటిసారము మొదలు రమారమి బి. ఏ. వఱకు పఠనీయమైన ఈసర్వంకషలక్షణ గ్రంథమును గూర్చి యొక్కవగా వ్రాయుట అనావశ్యకము.

ఈ గ్రంథము మొట్టమొదట ప్రచురింపఁబడినది నేను పుట్టుటకు ముందు! రెండవ కూర్పునయితము నాశైశవము నందే ప్రకటితమాయెను. పిమ్మట వేయఁబడినట్లు కానము.

మూడేండ్లక్రిందట వెదకి వెదకి, విచారించి విచారించి, వేలూరిలో ఒక ప్రతిని గనిపెట్టి సేకరించితిని. దానిని పునర్ముద్రిస్తము చేయవలయునని కాలక్షేపము చేసినందులకు నాకే సిగ్గగుచున్నది. ఇటీవల వేంకటరాంకంపెనీ వారి పరోక్షమున వేలమూరి సత్యనారాయణగారు నన్ను చూచుటకు వచ్చినపుడు నేను పూజా గ్రంథమువలె రక్షించుచుండిన దీనినిచ్చి పరిష్కరింపుమని గోరితిని. వారును పండితులకు జూపించి వారెల్ల లేకగీవముగ ప్రచురణార్హమన్నందుపై నట్లుచేయుదొడంగిరి. ముద్రణకు ప్రారంభించిన మీదట ఆరెండుప్రతులును నష్టములై యుంట గోచరించెను. పిమ్మట నాబంధువులైన పూతల పట్టు శ్రీరాములు రెడ్డిగారు ప్రయాసతో సంపాదించిన ఇంకొకప్రతి లభింపగా, అది మాకు గావలసినదొల్ల శిథిలమై యుండినను, పూరించుటకు సాధ్యమైయున్నందున, దానిని బట్టి పోయిన పుటలవిషయమును గ్రహించి ముద్రణకార్యము నెఱవేఱునట్లు జేసితిమి.

దైవకృపచేతను, మిత్రుల సాహాయ్యముచేతను నా దోషములు నేను బ్రింగకుండ అన్నిద్రుహ బుణమును ఈ మాత్రమూ దీర్చగలిగినందులచే ధన్యుడను. ముమ్మాటికి ధన్యుడను.

విజయవాడ,
20—7—26.

విధేయుడు,
—కట్టమంచి రామలింగారెడ్డి.

శ్రీ: అస్తు

అవిఘ్నం కరు

# పీఠిక.

దేశభాషా భూషణంబగు ఆంధ్రభాషకు లక్షణగ్రంథంబు లనంతంబులు గానంబడియెడిని. వానిం గొందఱు ప్రాచీనులు సంస్కృత శ్లోకరూపంబుగను సూత్రవృత్తి షక్కిని గొంద రాంధ్రంబునం బద్యరూపంబుగను, ఆధునిక పండితులలోఁ గొందఱు వచనరూపంబుగను, గొంద ఱతివిపులంబును, గొంద ఱతిసంగ్రహంబునుగా వారివారి నేర్పుకొలఁది లక్షణగ్రంథంబు లేర్పరచిరి గాని వానిలో నొకదానియందైనను సర్వ లక్షణపూర్తిలేమి లెల్లంబు.

అందుఁ గొన్ని నామమాత్రి దృష్టంబులును, గొన్ని పండితమాత్రి సాధ్యంబులై, బాలురకు దురవగాహంబులై యుండుటఁజేసి వాని నభ్యసింపఁగోరువారు అవగాహనాభావ భీతిచేఁ బ్రారంభింపకయు, గొందఱు పూనికతోడఁ బ్రారం భించి పరించియు నసాధ్యం బని విరమించువారు నై తమయభీ ష్టము నెరవేర్చికొన నశక్తులై యుండుటంగాంచి యిట్టికొఱంతఁ దీర్ప వెఱ వెద్దియో యని దీర్ఘాలోచనంబుఁ గావించి ఇతర లక్షణ గ్రంథములయందు సాధారణంబుగనుండు నంశముల వదలి బహు గ్రంథపర్యాలోచనచే లక్షణ జ్ఞానపూర్తి కత్యం తావశ్యకంబులగు నసేక విషయముల నేర్చి, పరిణామికం బన్ని

కొని, పరికృతమం దీ చిన్నగ్రంథ మంకురితంబు గావింపఁ బూనితిమి.

ప్రాచీన లక్షణగ్రంథములయందు సంజ్ఞా పరిచ్ఛేద మందే క్రియాలక్షణ ప్రస్తావంబును, సంధియందు అజంత హలంత పద లక్షణ నిరూపణాంబును గలదియై యుండుటంజేసి పండితులకుఁదక్క విద్యార్థుల కెత్తెఱంగునను సాధ్యంబు గా నోప దనుట స్పష్టము. శిష్టామాత్రపరు లగుదురేని బాలురు దేశభాషాలక్షణ లక్ష్యగ్రంథపరనంబువలన వ్యుత్పత్తి నొందిన యట్లు యన్యదేశ భాషావ్యుత్పత్తి తాదృశ సులభసాధ్యంబు గామి యనుభవైకవేద్యంబుగదా.

ప్రస్తుతంబున యావత్పరీక్షలయందును దేశభాషా మాత్ర సమన్వితంబగు నాంగ్లేయభాషయే ప్రాముఖ్యంబై తేజరిల్లుచుండు సమయమునందు తద్భాషావ్యుత్పత్తికి సత్యంత సహాయకారియు, గ్రేడులోను గాఁగల ప్రవేశము, పరిశ్రమము పట్టపరీక్షాపర్యంత మభ్యసించు విద్యార్థులకుఁ గ్రమంబు నిందుఁ గల శబ్దస్వరూప నిరూపణాది ప్రకరణ మట్టిదంబున నాయా షడ్విధ పరీక్షలకు మిగుల ననుకూల ఫలప్రదంబై యుండుట స్వానుభవపూర్వకంబుగ విదిత మగుచున్నయది.

చంద్రాలోకము. బుధరంజనీ, నరసభూపాలీయాఁ పతనాభ్యానంబు లేక, ఆంధ్రగీర్వాణంబులయం దగ్గలంబై యుండు శబ్దాలంకారంబులు, తద్గతానంతభేదంబులు, జవ

దాదిలక్షణంబులును, బాలురకు సుఖావగాహంబు గానోపమిం జేసి యయ్యది లక్ష్య లక్షణ సమన్వితంబు గావించి సులభ శైలిం బ్రదర్శింపఁబడియె.

పొరుగింటం దడవిచూచి కనుంగొని వర్ణించిన వస్తువు మనయింటఁ గల దొక్కొ యనుదశను మనభాష పొంది యున్నయది గాని మనయింటనుండు వస్తుసమృద్ధియు, దత్తేజం బును పొరుగింట నెచ్చోటను గాన మనుటకంటెఁ గొంత గల దను నభిప్రాయము పొడము దశ స్వభాష కెన్నండు గల్గునో యని విచారపడవలయునే? సులభసాధ్యంబు లగు తదుపకరణ గ్రంథాభావంబుగదా కారణంబు.

ఈ చిన్నపొత్తము బాలురు సాంతంబుగ స్వాంతము నకుఁ దెత్తుకొని మనయింట నెల్లవస్తుసామగ్రియుం గల దను బుద్ధి పొడము ననుట చార్థ్యము. అనగా స్వభాషయం దెల్ల లక్షణంబులు అనూనంబుగఁ గలనను తెలివి కలుగుననుట.

ఇదివఱకు ప్రాచీనాధునిక ప్రకల్పిత లక్షణంబుల యందు వాఙ్మయశైలి కియ్యది తెరువని యొక్కరైన వక్కాణింప మిం జేసియే కాఁబోలు పునరుక్తి అనన్వయము దూరాన్వ యము అసంగత కర్తృకర్మక్రియాభావంబులు వచనశైలి యందుఁ జూపట్టకు. వలయునేని వ్యవహారస్థానంబులను దక్కు చోట్లను దండిగనుండుట ప్రదర్శనీయంబు. తన్నివారణంబుగ నాఱవ ప్రకరణంబున వాక్యవిన్యాసంబు గొంతవట్టుకు లక్ష్య సమన్వితంబుగ లక్షణంబు ప్రదర్శింపఁబడియె.

అసూయాసహితు లగు పెద్దలు దీని సాంగంబుగఁ గనుఁగొని యానందించి యేతద్గ్రంథపూర్తికి నింకనుఁ బ్రోత్సాహంబు గల్పింతు రని నమ్ముచున్నారము. ఆసూయాసమన్వితు లగు ఖలకవులు "నిర్మలావయవంబుల నెమ్మి విడిచి, వ్రణములకుఁ బారు మక్షికవ్రాతతిభంగి" నెరను లెన్నుదురుగాక. దాని నొజ్జ లాదరింప రని యొంచెదము.

# విషయసూచిక


౧-వ ప్రకరణము.

1 శబ్దస్వరూప నిరూపణము.
2 ఉపపదము.
3 విశేషణమట్కము.
4 క్రియ.
5 కాలనప్తకార్థకాష్టకములు.
6 కాలసూచక పురుషసూచక పర్యాయములు.
7 కాలవిశేషోపయోగము.
8 ఉపధాతువుల ఉపయోగము.
9 అవ్యయోపయోగములు.
10 సకర్మకాది ప్రయోగాష్టకము.
11 తెనుఁగుదేశపు చెల్లలు-దానివ్యుత్పత్తి.

౨-వ ప్రకరణము.

12 సంజ్ఞావాచకార్థములు.
13 లేఖన వర్ణక్రమ విధులు.
14 వర్ణోత్పత్తి స్థానములు.

3-వ ప్రకరణము.

15 యావద్విభక్త్యుపయోగములు.
16 తదనుసంగవిధులు.

17 శబ్దలక్షణక్రమము.
18 సమాసలక్షణము.
19 సాంస్కృతి కాచ్ఛికాది భేదములు.
20 ద్విగాది లుగంతసమాస నిరూపణము.
21 తద్ధితవృత్తి.
22 ఏకశేషవృత్తి.
23 కృద్వృత్తి.
24 సార్థతద్ధిత పదగుచ్ఛము.
ళ-వ ప్రకరణము.
25 సంధినిరూపణము.
26 సంధివలని ప్రయోజనము.
27 పంచసంధి లక్షణము.
28 తత్సమసంధులు.
29 అర్థానుస్వారార్థభేద వివరణము.
30 రేఫరకారార్థ భేదస్వరూపము.
ఱ-వ ప్రకరణము.
31 కావ్యస్వరూపము.
32 వాచక లక్షణాదివివరణము.
33 జహదజహల్లక్షణము.
34 కైశిక్యాదివృత్తులు - తదుపయోగము.
35 వైదర్భీప్రభృతీరీతులు.

35 దాక్షాది పాకములు.
37 ధ్వని.
38. కావ్యేతిహాస లక్షణము.
39 శబ్దాలంకార వివరణము.
40 ఛేకానుప్రాసాదిలక్షణము.
41 ఉపమాద్యర్థాలంకారములు.
ఓ-వ వ్యాకరణము.
42 వాక్యవిన్యాసము.
43 వాక్యలక్షణము.
44 వాక్యాంతర్గతపదసాంకేతికములు.
45 కర్తృక్రియాన్యోన్యము.
46 కర్తృయోగ్యవాచకనిర్ణయము.
47 కర్తృలోప నిరూపణము.
48 కర్మనిరూపణము.
49 త్రివిధవాక్యములు.
50 లఘువాక్యలక్షణము.
51 అలఘువాక్యపద్ధతి.
52 క్లిష్టవాక్యనిరూపణము.
53 వ్యాధానవాన్యోపవాక్యవిభజనము.
54 విశేష్యా ద్యుపవాక్య చతుష్టయ నిర్ణయము.

శ్రీ: అస్తు.

అవిఘ్నంకురు.

# సర్వలక్షణసారసంగ్రహము

## ప్రథమ ప్రకరణము.

### శబ్దస్వరూప నిరూపణము.

### CLASSIFICATION OF WORDS

ఆంగ్లభాషయందు పదంబులు పదునొకండు విధంబులు.

1. ఉపపదము Article.
2. విశేషణము Adjective and Adverb of Manner.
3. విశేష్యము Noun.
4. సర్వనామము Pronoun.
5. క్రియ Verb.
6. క్రియాజన్యవిశేష్యము. Verbal noun.
7. ఉపసర్గ Prefix.
8. సముచ్చయము Conjunction.
9. ప్రత్యయము Preposition.
10. అవ్యయము Adverb of mode, time and place.
11. ఆశ్చర్యాదివాచకము Interjection.

(1) ఉపపదమనఁగా నామవాచకమునకు ముందు ఉపయోగింపబడునది.

అది నిర్దిష్టోపపదము (definite article), అనిర్దిష్టోపపదము (Indefinite article) అని రెండు విధంబులు

నిర్దిష్టోపపదమునకు ఉదా॥ ఆ. ఫలము. ఈ పుస్తకము అనిర్దిష్టోపపదమునకు ఉదా. ఒకఫలము, ఒక పుస్తకము.

(2) విశేషణమనఁగా గుణవాచకము. విశేష్యముయొక్క గుణమును దెలుపునది. ఉ॥ గొప్ప, మధురమైన, అందముగా.

ఇది, నామవిశేషణము.
క్రియావిశేషణము.
క్రియాజన్యవిశేషణము.
సంఖ్యార్థకవిశేషణము.
సంఖ్యేయార్థకవిశేషణము.
విధేయవిశేషణము.
అని ఆఱువిధంబులు.

నామవిశేషణం బన నామవాచకముయొక్క గుణమును దెలుపునది.

ఉ॥ మంచిపుస్తకము.

క్రియావిశేషణమనఁగా క్రియయొక్క గుణమును దెలుపునది.

ఉ॥ చక్కగా చదివెఁ.

క్రియావిశేషణము అనఁగా క్రియలోఁబుట్టిన గుణ వాచకము.

అది అయిదు భేదంబులు.

వర్తమానార్థక విశేషణము. ఉ॥ చదువుచున్న
భూతార్థక విశేషణము ఉ॥ చదివిన
భవిష్యదర్థక విశేషణము ఉ॥ చదువఁగల
తద్ధర్మార్థక విశేషణము ఉ॥ చదువు, చదివెడు, చదివెడి
వ్యతిరేకార్థక విశేషణము ఉ॥ చదువని

సంఖ్యార్థకవిశేషణము

ఉ॥ ఒకటి, రెండు, మూఁడు, పది, ఇరువది,

సంఖ్యేయార్థక విశేషణము ఉ॥ మొదటి, రెండవ, మూఁడవ.

విధేయ విశేషణమనఁగా, విశేష్యమునకు వెనుకవచ్చు విశేషణము.

ఉ॥ బాలుఁడు యోగ్యుఁడు. పుస్తకము మంచిది. 'అయిన' అనువదంబుతోఁ జేరి పరిశ్రమావిభక్తి విశేషణంబగు. ఉ॥ యోగ్యుఁడైన బాలుఁడు. అందమైన మోము.

నామవిశేష్యంబునకుఁగల లింగవిభక్తివచనములే విశేషణంబునకు నుండఁదగు. ఉ॥ రాము నభిరాము సద్గుణధాము దలఁతు.

ఆంధ్రంబునం దీ విధి బాహుళంబు. నిజమైన దేవునకు వందనము, అనఘుచరితుఁడు రఘునందనునకుఁ బ్రణతి, ఇష్ట మగు పదార్థములు.

తత్సమవిశేషణంబులకు నైజము, తరము, తమము, అని మూఁడాఁగులు గలవు.

నైజమనఁగా - నిజగుణంబు. ఉ॥ మధురము.

తర మనఁగా - అంతకంటె నెక్కుడు. ఉ॥ మధురతరము

తమమనఁగా - అన్నింటికంటెనెక్కుడు. ఉ॥ మధురతమము.

ఘనము, ఘనతరము, ఘనతమము, ఇత్యాదులు.

(శి) విశేష్య మనఁగా - నామవాచకము. ఒక వస్తువు యొక్క పేరును దెలుపునదియు, లింగవిభక్తివచనము గలదియు నగు.

పుంల్లింగము, స్త్రీలింగము, నపుంసకలింగము అని మూఁడువిధంబులు. వీనికే ఆంధ్రంబున, మహత్తులని, అమహత్తులని సంజ్ఞలు.

మహాదర్థకంబనఁగా - పురుషవాచకములు. ఉ॥ రావణుఁడు రాజు.

అమహాదర్థకంబనఁగా - స్త్రీ పశు పక్షి జడ వాచకములు. ఉ॥ రాజ్ఞి, ధేనువు, చిలుక, వృక్షము.

స్త్రీవాచకములకు మహతీ యనియుఁ గలదు.

విభక్తియనఁగా - పూర్వోత్తర పదంబుల పరస్పర

సంబంధము చెలియఁజేయునదియు, పదంబుల వేరుపఱచు నదియు.

వచనం బన వస్తువుల సంఖ్యను చెలువునది.

ఒక వస్తువును బోధించునది – ఏకవచనము.

ఒకటికంటె నెక్కుడు పదార్థంబుల సూచించునది – బహువచనము.

అందుఁ గొన్ని నిత్యైకవచనములు, కొన్ని జాత్యైకవచనములు, కొన్ని నిత్య బహువచనాంతంబులైయుండు.

నిత్యైకవచనమునకు ఉదా॥ కేలు, బంగారు.

జాత్యైకవచనమునకు ఉదా॥ గుంపు, మంద.

నిత్యబహువచనమునకు ఉదా॥ ఇరులు, వడ్లు, కురులు.

(4) సర్వనామ మనగా, నామనామకంబునకు మాఱుగా నుపయోగింపఁబడునది.

అది నాలుగువిధంబులు.

విశేషణసర్వనామము. ఉ॥ అందఱు, అన్ని, కొందఱు, కొన్ని

విశేష్యసర్వనామము. ఉ॥ వాఁడు, నీవు, నేను, అది

అవ్యయసర్వనామము. ఉ॥ అక్కడ, అప్పుడు,

సంబంధసర్వనామము. ఉ॥ ఆయొక్క, ఈయొక్క.

(5) క్రియ అనగా – వాక్యమును ముగించునదియు, కర్త చేయు వ్యాపారముఁ జెలియఁజేయునదియు, కాల పురుషవచనము గలదియు నగు.

ఉ॥ చదువఁగలను, వండెఁ, అను మొ.

క్రియలు రెండు విధంబులు – సకర్మకము, అకర్మకము.
కర్మసాపేక్షంబగునది-సకర్మకము,ఉ॥వండు,చదువు,వ్రాయు,మొ.
కర్మనిరపేక్షంబగునది – అకర్మకము,ఉ॥ అగు, ఉండు,పోవు,మొ.

సకర్మకక్రియలు, కర్తృార్థకము, కర్మార్థకము అని ద్వివిధము. పదుధాతు వనుప్రయుక్తంబగునది కర్మార్థకము.

కాలములు ఏడు.

| | |
|---|---|
| వర్తమానకాలము. | ఉ॥ వండుచున్నాను. |
| భూతకాలము. | ఉ॥ వండితిని. |
| భూతకాలరూపాంతరము | ఉ॥ వండినాను. |
| భవిష్యత్కాలము. | ఉ॥ వండఁగలను. |
| భవిష్యత్కాల రూపాంతరము | ఉ॥ వండెదను. |
| తద్ధర్మకాలము. | ఉ॥ వండుదును. |
| వ్యతిరేకకాలము. | ఉ॥ వండను. |

కాలసూచక ప్రత్యయములు.

| | |
|---|---|
| వర్తమానకాలమునకు. | చున్న్ -చు. |
| భూతకాలమునకు. | ఇ. |
| భూతకాలరూపాంతరమునకు. | ఇన్ |
| భవిష్యత్కాలమునకు. | కల. |
| భవిష్యత్కాలరూపాంతరమునకు. | ఎద. |
| తద్ధర్మకాలమునకు. | ఉ. |
| వ్యతిరేక కాలమునకు. | ఏ. |

## పంచమ ప్రకరణము.

### పురుషసూచక ప్రత్యయములు.

#### వర్తమానకాలమునకు.

| | ఏ. | బ. |
|---|---|---|
| ప్ర | ఆడు. | ఆరు. |
| | అది. | అవి. |
| మ. | ఆవు. | ఆరు. |
| ఉ | ఆను. | ఆము. |

#### భూతకాలమునకు

| | | |
|---|---|---|
| ప్ర. | ఎను | ఇరి. |
| మ. | తివి. } | |
| | తి. } | తిరి. |
| ఉ | తిని. | తిమి. |

వండు+చున్న+ఆను=వండుచున్నాను.

వండు+ఇ+తిని=వండితిని

వండు+ఇ+ఆను=వండినాను.

వండ+కల+ను=వండఁగలను.

వండు+ఎద+ను=వండెదను.

వండ+ఉ+దును=వండుదును.

వండు+అ+ను=వండను, వండుమున్నాను.

వండు - ధాతువు; చున్న - కాలసూచకము, అను పురుషసూచక ప్రత్యయము.

(కాలవిశేషోపయోగము.)

త్వరితార్థకంబులయందు - వర్తమానంబునకు భూతార్థకంబగు.

ఉ! ఇదిగో నేను వచ్చితిని

నిశ్చయార్థకంబున - భవిష్యత్తునకు అతీతం బగు. ఉదా॥ నీవు పోతివా, గాని పితివి.

క్రియలకు అర్థకంబులు ౮.

| | |
|---|---|
| కర్త్రర్థకము. | వండుట |
| కర్మార్థకము. | వండబడుట. |
| ణ్యంతకర్త్రర్థకము. | వండించుట |
| ణ్యంతకర్మార్థకము. | వండింపఁబడుట. |
| ఆత్మనేపదికర్త్రర్థకము. | వండుకొనుట—వండికొనుట. |
| ఆత్మనేపది కర్మార్థకము. | వండుకొనఁబడుట. |
| ఆత్మనేపదిణ్యంతకర్త్రర్థకము. | వండించుకొనుట. |
| ఆత్మనేపదిణ్యంతకర్మార్థకము. | వండించుకొనఁబడుట. |

అకర్మక క్రియలకు, కర్మార్థక ఆత్మని కర్త్రర్థ కర్మార్థకంబులు మృగ్యంబులు.

క్రియాఫలంబు కర్మను జెందునపుడు క్రియకు 'పడు' ధాతువు వచ్చును. దానికి కర్మార్థక మని పేరు. ఉ॥ రామునిచే భూమి పాలింపఁబడియె. క్రియాఫలంబు కర్తను జెందునపుడు క్రియకు 'కొను'ధాతువు చేరును. థాత్వంతోకారంబునకు ఇకారంబు వికల్పంబుగ నాదేశంబగు. అదియు ఆత్మనేపదార్థకం బనంబడు. ఉ॥ బాలుఁడు పుస్తకమును చదువుకొనియెను.

కర్త. ఒకకార్యమును ఇతరులచే జేయించునపుడు క్రియకు ఇంచు చేరును. దానికి ణ్యంతమనియు, ణిజర్థకమనియు, పరస్మైపదియనియు, ప్రేరణార్థకమనియు పేళ్లు. ఉదా॥ రాజు భటులచేత కతుర్బలంబు [illegible] చున్నాఁడు.

(6) క్రియాజన్య విశేష్యము. అనఁగా క్రియలలోఁబుట్టిన నామవాచకము ఇది కృదంతమనియుఁ జెప్పఁబడును.

ఉదా॥ వచ్చు-రాక; పోవు-పోక; ఇచ్చు-ఈవి; వాఁ యు-వాఁతె, కలుగు-కలిమి; ఉండు-ఉనికి; పోషించు-పోషణ.

(7) ఉపసర్గ. తల్లనుపదంబులకుముం దుపయోగించునది. అవి యిరువది. ప్ర. పరా, అప, సమ్, అను, అవ, నిర్, నిస్, దుర్. వి, ఆజ్, ని, అధి, అతి, సు, ఉత్, అభి, ప్రతి, పరి, ఉప.

ఉదా॥ ప్రహార్షము, పరాజయము, సమర్థుఁడు, అనుదినము, అవమానము, ఉపగ్రామము, మొ॥

(8) సముచ్చయ మనఁగా రెండువాక్యము లను గాని రెండు పదములను గాని యొకటిగాఁ జేర్చునది. ఉ॥ ని, ను, న్ని, న్ను, యుఁ, మఱి.

(9) పరిత్యయము అనఁగా నామపదంబులకుఁ గుడియుం దుపయోగించునది.

అవి నామఘటితములు, క్రియాఘటితములు అని రెండువిధములు.

నామఘటిత పరిత్యయంబులకు—ఉ॥ చేత, వలన, లోపల, అందు.

క్రియాఘటిత పరిత్యయంబులకు—ఉ॥ కూర్చి, కై, కంటె, పట్టి.

(10) అవ్యయము, లింగవిధికి వచనములు లేనిది.

పొగడికయందు ప్రశంసనార్థకావ్యయంబులు వచ్చును. ఉ॥ బళి, బాపురే.

పశ్చాత్తాపవ్యసనంబులం దెలుపుచో సంతాపార్థకావ్యయంబు లుపయోగింపనగు. ఉ॥ అక్కట, కటకటా, హా.

నిశ్చయమును నిరూపించునెడల ఏవార్థకమైన అవ్యయంబులు వచ్చును.

ఉ॥ ఎ-ఏ-అ నీవె యోగ్యుఁడవు, నీవే యోగ్యుఁడవ్రా, ఎవ యోగ్యుఁడవు, రాముఁడ యరిభీముఁడు.

ఖమున్నాద్యర్థకమైన అవ్యయము. క్రియను జెప్పించు ఎడఁ బ్రియత్నమునుదెలుపునది. ఉ॥ చదువఁ బుస్తక మెట్లొ

కాఁబట్టి, కనుక, కావున, ఈ అవ్యయంబులు కారణార్థ వాక్యంబుల నడుమ వచ్చును. ఉ॥ వయిరు పండినది కాఁబట్టి కోత కోయవలయును.

అయినన్—ఇది నడుమవచ్చునేని ముందటి వాక్యమునకు వెనుకటివాక్యము విరోధార్థమును దెలుపును ఉదా॥ వీరు చదువరులున్నవారే అయినను వివేకవంతులు గారు.

కానీ—ఇది అంగీకారంబునందును, అభేదార్థకమునందును, హేతుగర్భితంబునందును, నామాకాంక్షా సమావేశమునందును, ఉపయోగింపఁబడు.

అంగీ—ఉ మంచిదికాని, చేవుగాని.

అభే—ఉ॥ వాఁడుగాని నీవ్రగాని రావచ్చును.

నిషే—ఉ॥ శిక్షించెదఁగాని.

హేతు—ఉ॥ వాఁడుయోగ్యుఁడేగాని.

నామా--ఉ॥ కానిపని కింత యేల.

ఒక్కొ-- ఇది వితర్కాకర్షకంబున వచ్చును.

ఉపమావాచకావ్యయంబులు—వలె, గతి, క్రియ, పోలిక, వడువు, భాతి, బాగు, చెన్ను, విధము, తెఱఁగు, చందము, అందము, ఒప్పు, రీతి, భంగి.

(11) ఆశ్చర్యాది వాచకము — వింతను దెలియఁజేయు పదము ఉ॥ అహా, బళా, బ్రూరా.

పఠమోగాష్టకము.

కర్తృకర్మకంబునం బఠమోగంబులు రెండు.

కర్త పఠమావిభక్తి, కర్మ ద్వితీయావిభక్తి, క్రియ చేరునేని సకర్మకము. ఉ॥ రాముఁడు భూమిఁ బాలించెఁ.

కర్త పఠమావిభక్తి, క్రియ చేరిన అకర్మకము.

ఉ॥ రాముఁడు పఠకాశించుచున్నాఁడు

కర్మార్థంబునం బఠమోగం బొక్కఁడు.

కర్త తృతీయ (చేత-చె), కర్మపఠమ, క్రియయందుగల ధాతువు చేరువపుడు కర్మణి పఠమోగము.

ఉ॥ రామునిచే భూమి పాలింపఁబడియె.

ణ్యంతకర్తృకర్మంబునం బఠమోగంబులు రెండు.

కర్త పఠమావిభక్తి, కర్మలు రెండును ద్వితీయావిభక్తి, క్రియకు ఇంచు చేరునేని ద్వికర్మక కర్తరిపఠమోగము. ఉ॥ దేవదత్తుఁడు యజ్ఞదత్తునిచేఁ గామమును పొందించుచున్నాడు.

పఠమోజ్యకర్త పఠమ, పఠమోజ్యకర్త తృతీయ, కర్మద్వితీయ, క్రియ ఇంచు చేరునేని ద్విక్రియక పఠమోగము

ఉదా॥ రాజు భటులచేత శత్రువులను గొట్టించుచున్నాఁడు.

ఆత్మనేపది కర్తృకర్మసువం దొకటి.

క్రియయు గొనుధాతు వనుప్రయుక్తం బగ. ఉ॥ దేవ దత్తుఁడు వంటకమును వండుకొనియెను.

ఆత్మనేపది కర్మార్థకమునందొకటి. ఉ॥ దేవదత్తునిచే వంటకమును వండుకొనఁబడియెను.

ఆత్మనేపది ణ్యంత కర్తృకర్మసునం దొకండు. ఉ॥ మై త్రుఁడు మైత్రునిచేత వంటకమును వండించు కొనియెను.

## తెనుఁగుశబ్ద వ్యుత్పత్తి

శ్రీశైలము కాళేశ్వరము దాక్షారామము ఇమ్మాఁడు శివస్థలము లెల్ల లగుటం జేసి, అచ్చోటికి త్రిలింగదేశం బని ప్రసిద్ధము త్రిలింగదేశమునఁ బుట్టిన భాషగాన తెలుంగయ్యె. నకారమధ్యకఁబు తద్భవంబు లగుచో, తెలుఁగు - తెలుంగు - తెనుఁగు-తెనుంగు అని రూపచతుష్టయము.

# ద్వితీయ ప్రకరణము

## సంజ్ఞావాచకములు.

## GRAMMATICAL TERMS.

అచ్చులు. (Vowels) స్వరములు; జీవాక్షరములు, ప్రాణములు అనఁబడును.

హల్లులు. (Consonants) వ్యంజనములు; నిర్జీవాక్షరములు, ప్రాణులు అనఁబడును.

హ్రస్వము (Short) ఏకమాత్రికాలము, ఉ। అ, ఇ, క,

దీర్ఘము. (Long) ద్విమాత్రికాలము, ఉ। ఆ, ఈ, కా.

ప్లుతము. త్రిమాత్రికాలము. ఉ। అ, ఈ.

ఆగమము. (An augment) ముందున్న యక్షరమును పోగొట్టక వచ్చునది. (మిత్రివదాగమః)

ఆదేశము. (A substitute) ముందున్నయక్షరమును పోగొట్టి వచ్చునది (శత్రువ దాదేశః)

వికల్పము. (Optional) పక్షమందు వచ్చుట, పక్షమందు రాకుండుట

నిత్యము. (Constant) ఎల్లప్పుడు సంధివచ్చుట.

బహులము. విధి. కొన్నిచోట్ల పరివర్తించుట. కొన్నిచోట్ల పరివర్తింపమి. కొన్నిచోట్ల నిషేధ వైకల్పికములు. కొన్నిచోట్ల నిత్యమగుట.

విభాష. నిషేధ వైకల్పికములు.

లోపము. (Omission) ఉచ్చారణ కగుపడమి. (అదర్శనం లోపః)

ఉపధ. (Penu t mate letter) కడపటి యక్షరమునకు ముందున్న యక్కరము.

ద్విపవిభక్తికము. ఉపవిభక్తులగు ఇ, టి,ఁటి, మొదలగునవి గలవి.

వ్యస్తపదము. (S mple word) విభజింపఁ దగనిది.

సమస్తపదము. (Compound w rd) విభజింపఁదగినది.

రూపాంతర ము. (Another form) ఇతరరూపము.

పర్యాయపదము. (Synonym) అర్థము.

విభక్త్యాద్యర్థదేశము. (Parsing) శబ్దలక్షణము.

దండాన్వయము. (Paraphrase) వాక్యమునందుగల శబ్దముల సమన్వయముచేసి పర్యాయపదంబులచే నుడువుట, వ్రాయుట.

అన్వయము. (Construction) కర్తకర్మ క్రియల నెత్తి వాని విశేషణంబులతోడ సవరించిచెప్పుట, వ్రాయుట.

టిప్పణులు. (Notes) లక్ష్యలక్షణముల యందలి మఖ్యాంశముల నెత్తి సూచించుట.

వాక్యము. (Senter ce) సుప్తిజంతసముదాయము

ఆమ్రేడితము. (Repetition) ఎడతెగక రెండుమూఁడుమారు లుచ్చరించుపదము.

ప్రాతిపదికము ప్రకృతి. } Original. { ధాతుభిన్నంబును, ప్రత్యయ భిన్నంబును, ప్రత్యయాంత భిన్నంబును నగు నర్థవచ్ఛబ్ద రూపంబు ప్రాతిపదికంబు.

ధాతువు. క్రియలకన్నింటికిని మూలపదము ఉదా॥ కొట్టు, చేయు, చదువు

రూపము అవసానము (Termination.)

లేఖన వర్ణక్రమ విధులు.

1. తత్సమపదముల మొదట ఋూ, ఌ, ౠ, ఙ, ఞ, ణ, థ, ర, లును, విక్రృతిపదాదిని ణ, య, ళ, వ్ర, వ్రూ, వొ, వో అనునవియు, యొక్క, యిట్, ఈ రెంటిదక్క యకారంబును గలుగదు.

"ణయళా అవ్యుద్గోదంతో వర్ణనాత్రిపదాదిగాఃఁ"

2. ర. ఇది ఇషత్ప్రత్యయాంతంబై రేఫము అనియు; శ. ఇది వర్ణప్రత్యయాంతంబై శవర్ణంబనియుఁ, దక్కినవి కారప్రత్యయాంతంబై అకారము, కకారము, అకారము, అని యుచ్చరింపఁబడు.

"వర్ణాత్కారఃరాదిషుఃశాద్వర్ణఃశ."

3. తెనుఁగు పదములయందు అరసున్న నిండుసున్నలు వచ్చుచోఁ బయపసరళంబులలో నొక యక్కరంబు పరమునం దుండును.

4. నకార మకారంబులకు ముందు సున్న లిడం దగదు.

5. బిందువిడిన వలపలి యక్కరంబునకు జడ్డ వ్రాయ, టొప్పదు.
6. గర్వాదిపదంబులయందు గిలుకకు వ్రాయం దగదు. ఉ॥ గర్వము, పర్వతము.
7. తత్సమ పదంబులయందు సున్నకుమాఱుగా ఆ యా వర్గ పంచమాక్షరంబు జడ్డయొనర్చి వ్రాయందగు. ఉదా. కబ్జణము, రజ్జితము, కణ్ణము, కనర్ధము, అనుకమ్పము.
8. పదాదియందును, ముగింపుచుక్కైనన అచ్చుఆదిగా వ్రాయఁదగు.
9. ఒకహల్లుమీఁదగాని, రెక్కహల్లుల మీఁదగాని, యొక్కఅచ్చె కదియు.
10. సంయోగవర్ణంబులు బలుకునెడ హల్లు ముందును, అచ్చు కడపటను వచింపఁబడు.
11. తలకట్టు, ఇది ఖ, ఙ, ఝ, ఞ, ఠ, ణ, ఢ, ల, ఱ, వీనిమీఁద దాను కనుపడకయే ఉన్నయట్లుచ్చరింపఁ బడును.
12. •గుడి. ఇది యకారము మీఁద దా నగుపడకయేడిన్నయట్లుచ్చరింపఁ బడు. ఉ॥ కూయి, నేయి.
13. క.మ యోగంబున, క్ష వ్రాయందగు.
14. నకారముపొల్లు (న్) ఇట్లు వ్రాయుటొప్పు, ఇది పద సమాసంబుల నడుమవచ్చునెడ బిందువై యుండఁదగు.
15. ఁ. ఇది కకారమునకు ముందుండునపుడు జిహ్వామూలీ

యమనియు, పకారమునకు ముందు ఉపధ్మానీయం బనియు, విసర్గకు మాఱుగా నుంచఁబడు. ఉ॥ పయఃకాన్తి, యశఃపాళి.

16. ఉ, ఊ, ఋ, ౠ, ఇది చెరునెడ కొన్ని హల్లులపై అకార రూపాంతరంబైన తలకి ట్టగపడును. ఐన నది వ్యాకరణముగా నెన్నఁదగదు. ఉ॥ కు. కూ, కృ, కౄ,

17. ఎ, ఒ, ఁ, ఁ, ఖ, ఘ, ఙ, చ, ఝ, ఞ, ర, ఢ, ధ, థ, ఫ, భ, శ, ష, వీనితోఁ గలియవు.

18. దంత్యం బత్వము తాలవ్యం బిత్వముగా వికృతియందు గానంబడు. ఉ॥ చక్కెర, జత, చెలువము, జెట్టి.

సంయోగవర్ణం బనఁగా రెండుహల్లులుగాని మూఁడు హల్లులుగాని యొక్క అచ్చును గదియునది.

దీనికి సంయుక్తాంబనియు, ద్వ్యక్షరంబనియు, బడ్డ కూక్షరంబనియుఁ బేళ్ళు.

సముదాయాక్షర మనఁగా నొకవల్లాక యచ్చుతోఁ గూడినది.

## వర్ణోత్పత్తి స్థానములు.

అ, ఆ, క, ఖ, గ, ఘ, ఙ, హ, ః లకు ఉత్పత్తిస్థానము, కంఠము.
ఇ, ఈ, చ, ఛ, జ, ఝ, ఞ, య, శ, లకు. తాలువు.
ఋ, ౠ, ట, ఠ, డ, ఢ, ణ, ర, ష, ళ, ఱ, లకు. మూర్ధము.
ఌ, ౡ, త, థ, ద, ధ, న, ల, స, చ, జ, లకు. దంత్యము.
ఉ, ఊ, వ, ఫ, బ, భ, మ, లకు. ఓష్ఠము.

| | |
|---|---|
| ఐ, ము, ఈ, ణ, న, లకు. | నాసికము. |
| ఎ, ఏ, ఐ, లకు. | కంఠతాలువులు |
| ఒ, ఓ, ఔ, లకు. | కంఠోష్ఠములు |
| వ | దంతోష్ఠము |
| ఁ, ం | నాసిక. |

# తృతీయ పరికరణము.

## విభక్తుల ఉపయోగములు.

## ON THE USE OF PREPOSITIONS.

ప్రథమావిభక్తి } సకర్మక అకర్మక కర్తలయందును, కర్మణి
డు, ము, వు, లు } కర్మయందును, ఉపయోగింపఁబడును.

సకర్మక కర్తకు. ఉదా॥ రాముఁడు భూమిని పాలించెఁ.

అకర్మకకర్తకు. ఉదా॥ చంద్రుఁడు ఉదయించెఁ.

కర్మణికర్మకు. ఉదా॥ రామునిచే భూమిపాలింపఁబడియె.

| | |
|---|---|
| ద్వితీయ. | కర్మకు ఉపయోగించును. ఉదా॥ రాముఁడు |
| ని,ను,ల | భూమిని పాలించెఁ. |
| తృతీయ. | కర్మకర్తకు. హేతుకరణంబులకు గ్రహ్యాది |
| చేత, చే. | యోగంబగు పంచమికిని, ఉపయోగించును |

కర్మణికర్తకు. ఉ॥ దేవదత్తునిచేత వంటకము వండఁబడియె.

హేతువునకు. ఉ॥ ధనముచేత సౌఖ్యముగలుగును.

కరణమునకు. ఉ॥ ఖడ్గముచేత ఖండించెఁ. కత్తిచేత నఱకెఁ.

గ్రహ్యాదిదొగ. ఉ॥ రాముఁడు రాజులచేతఁ గప్పము గొనియెఁ. ఈయర్థంబు నీచేత నెఱుంగితిని.

తోడ, తో. కరణ సహాయార్థ తుల్యార్థ వచ్యర్థంబులకు వచ్చును.

కరణ. ఉదా॥ కొలతోడఁ గూలనేసెఁ.

సహార్థంబునకు. ఉదా॥ రాజు సేనలతోడ వచ్చెఁ.

తుల్యార్థంబునకు. ఉదా॥ మైత్రిచేతినితోడ మైత్రుఁడు తుల్యుఁడు.

వచ్యర్థంబునకు. ఉదా॥ మైత్రుండు మైత్రిని తోఁ నిట్లనియె.

చతుర్థి. } సంప్రదానంబునకును. ఉద్దేశ్యమాత్రంబునకును
కొరకు. కై. } వచ్చును.

సంప్రదానమునకు. ఉదా॥ జనకుఁడు రాముని కొఱకుఁ గన్య నిచ్చెను.

ఉద్దేశ్యంబునకు. ఉదా॥ పురుషార్థము కొఱకు యత్నింపవలయును.

(చతుర్థికి మాఱు షష్ఠి తఱచుగా నగు.)

పంచమి వలన } అపాయ, భయ, గ్రహణ, భవాదులకు వచ్చును.

అపాయము, అనఁగా విశ్లేషము.
భయము. ,, వెఱపు,
గ్రహణము. ,, కొనుట.
భవము. ,, పుట్టుట.

అపాయమునకు. ఉదా॥ వాఁడు రాజ్యంబువలన భ్రష్టుఁడయ్యెను.

భయమునకు. ఉదా॥ చోరునివలన భయపడియె.

గ్రహణమునకు. ఉదా॥ భృత్యునివలన కప్పముఁ గొనియెఁ.

భవమునకు. ఉదా॥ మనుపువలన ప్రజలు పుట్టిరి.

కంటె. అన్యదూరసమీపాదులకును, నిర్ధారణమునకును వచ్చును.

అన్య. ఉ రామునికంటె అన్యుఁడు సత్య వంతుఁడు లేఁడు.

దూర. ఉ॥ దీనికంటె దూరము.

సమీ. ఉ॥ దానికంటె సమీపము.

నిర్ధా. ఉ॥ శరీరబలముకంటె బుద్ధికుశలము ఎక్కుడు.

పట్టి. హేతువులగు గుణక్రియలకు వచ్చును.

ఉ॥ జ్ఞానముంబట్టి ముక్తుఁ డగును.
సీవు వచ్చుటంబట్టి ధన్యుఁడ నైతిని.

షష్ఠి
కు, యొక్క } సంబంధమున కుపయోగించును.

ఉ. వానికిఁ దమ్ముఁడు.
నాకు చెప్పెలి.
రామునియొక్క గుణములు.

లోపల. ఇది నిర్ధారణకు ఉపయోగించును.
ఉ॥ రాజులలోపల రాముఁ డుత్తముఁడు.
మనుష్యులలోపల క్షత్రియుఁడు శూరుఁడు.

సప్తమి.
అందు, ఇందు, న } ఆధారంబునకు వచ్చును.

ఔపశ్లేషికము, వైషయికము, అభివ్యాపకము అని ఆధారంబు త్రివిధంబు.

ఔపశ్లేషికము. ఉదా॥ ఘటమునందు జలమున్నది.

వైషయికము. ఉదా॥ మోక్షమునం దిచ్ఛగలదు.

అభివ్యాపకము. ఉదా॥ అన్నింటియం దీశ్వరుఁడు గలఁడు.

ఉకారాంత జడవాచకంబులకు (వ) వర్ణకంబు వచ్చును.
ఘటంబున జలమున్నది.
మోక్షమున నిచ్ఛగలదు.

తదనుషంగ విధులు.

కర్త. ధాత్వర్థవ్యాపారాశ్రయంబు కర్తనాఁబడు.

కర్మ. ధాత్వర్థ ఫలాశ్రయంబు కర్మనాఁబడు.

హేతువు. ఫలసాధన యోగ్యంబగు పదార్థంబు హేతువునాఁబడు.

కరణము. క్రియాసిద్ధికిం బ్రకృష్టోపకారంబు కరణంబు.

సంప్రదానము. త్యాగోద్దేశంబు సంప్రదానంబునాఁబడు.

నిర్ధారణ. జాతిగుణక్రియా సంజ్ఞలచేత, సముదాయమునుండి ఏకదేశంబునకుం బృథక్కరణంబు నిర్ధారణం బనంబడు.

ఎద్దానివలన నిర్ధారణంబగు నచటి షష్ఠికి లోపల వర్ణకం బగునని యర్థము.

క్రియాపదం యుక్తము సెంచు నా
మానపర్యుదంబు చేయు నుపదోషంబుల్
వోనరచు క్రమము విమల
జ్ఞానము మెఱయింపు సాధుసంగతిఁ దలఁపఁగ

పర్యోగపథకము. (METHOD OF ANALYSIS.)

| కర్త. | కర్మ. | క్రియ | పర్యోగశాస్త్రము. |
|---|---|---|---|
| సాధుసంగతి | శ్రీఁ | ఒడఁగుఁ. | ఐకర్మ్యము. |
| ,, | యుక్తమును. | సెంచుఁ. | డిటో |
| ,, | అనానపర్యుదంబును | చేయుఁ, | డిటో |
| ,, | ఉపదోషములను | వోనరచుఁ. | డిటో |
| , | విమలజ్ఞానమును. | మెఱయింపుఁ. | డిటో |
| మనుజాఁడు, | సాధుసంగతిని. | తలఁపఁ. | డిటో |

శబ్దలక్షణ క్రమము. (METHOD OF PARSING.)

శ్రీగ. తత్సమపదము. జడవాచకము, అమహాదర్థకము, ద్వితీయావిభక్తి, ఏకవచనము, ఒనఁగుఁ అనుక్రియకు కర్మ.

ఒనఁగుఁ దేశ్యక్రియ, ఒనఁగుధాతువు, సకర్మకము, కర్తృర్థకము, తద్ధర్మార్థక ప్రథమపురుష ఏకవచనము, సాధుసంగతి అనుకర్తకుఁ గ్రియ.

యశమున తత్సమపదము, జడవాచకము, అమహాదర్థకము, ద్వితీయావిభక్తి, ఏకవచనము, పెంచుఁ అనుక్రియకు కర్మ.

అనూన. తత్సమపదము, ప్రమదంబు అను విశేష్యమునకు విశేషణము.

ప్రమదంబుఁ. తత్సమపదము, జడవాచకము, అమహాదర్థకము, ద్వితీయావిభక్తి, ఏకవచనము, చేయుఁ అనుక్రియకు కర్మ.

చేయుఁ. దేశ్యక్రియ, చేయుధాతువు, సకర్మకము, కర్తృర్థకము, తద్ధ, ప్ర, వీ, సాధుసంగతి అనుకర్తకు క్రియ.

ఉరుదోషంబుల్. తత్సమపదము, జడవాచకము, అమహాదర్థకము, ద్వితీయావిభక్తిలో ప్రథమావిభక్తి, బహువచనము, పోనడచుఁ అనుక్రియకు కర్మ.

పో. దేశ్యక్రియ, పోవుధాతువు, అకర్మకము, కర్త్రర్థకము. తుమున్నాద్యర్థక మగు నవ్యయమగును.

అడఁచు. దేశ్యక్రియ, అడుచుధాతువు, సకర్మకము, కర్త్రర్థకము, త, పి, వి, సాధుసంగతి అను కర్తకు క్రియ.

కరము. దేశ్యపదము, జడవాచకము, అమహాదర్థకము, విమల అను విశేషణమునకు గుణవాచకము.

విమలజ్ఞానము తత్సమపదము, జడవాచకము, అమహాదర్థకము, ద్వితీయావిభక్తి, ఏకవచనము మెఱయించు అనుక్రియకు కర్మ.

మెఱయించు. దేశ్యక్రియ, మెఱయుధాతువు, సకర్మకము, ణ్యంత కర్త్రర్థకము, త, పి, వి, సాధుసంగతి అనుకర్తకు క్రియ.

సాధుసంగతి తత్సమపదము, జడవాచకము, అమహాదర్థకము, పంచమీవిభక్తి, ఏకవచనము, ఒనఁగూడ, లోపగుక్రియలకు కర్త.

తలఁప. దేశ్యక్రియ, తలఁచుధాతువు, సకర్మకము, కర్త్రర్థకము, తుమున్నాద్యర్థకము, మనుజుఁడు అను లోపకర్తకు క్రియ.

పెంచు. దేశ్యక్రియ, పెరుగుధాతువు, సకర్మకము, ప్రేరణ కర్త్రర్థకము, త, పి, వి, సాధుసంగతి, అనుకర్తకు క్రియ.

## స మా స ము లు.

సమాసం బనఁగా-అనేక నామంబులుగూడి యొకపదంబగునది.

వృత్తి-అనఁగా -తనయందలి పదంబుల యర్థముకంటె నన్య మగునర్థమును దెలుపునది. ఉ॥ శ్రీవల్లభుఁడు అను సమాసవృత్తికిఅర్థము - శ్రీయునుగాక వల్లభుఁడునుగాక లక్ష్మీపతియను నొక శిష్టార్థము గలుగుచున్నది.

విగ్రహమనఁగా-సమాసమునందలి పదంబుల కర్థమును దెలుపువాక్యము విగ్రహ మనఁబడును. ఉ॥ లక్ష్మీవల్లభుఁడు అను సమాసమునకు లక్ష్మియొక్క వల్లభుఁడు అను వాక్యము విగ్రహము.

సమాసములు సాధారణముగా సాంస్కృతికము, అచ్చికము, మిశ్రికము అని త్రివిధము.

సంస్కృతపదంబులచేఁ గలుగు వృత్తి సాంస్కృతికము.

అది సిద్ధము, సాధ్యము అని ద్వివిధంబు.

కేవల సంస్కృతశబ్దంబుల సమాసంబు సిద్ధంబు నాఁబడు. ఉ॥ రాజాజ్ఞ, తటాకోదకము, లక్ష్మీవల్లభుఁడు. సంస్కృత సమంబులచేఁ గలుగు సమాసంబు సాధ్యంబు నాఁబడు. ఉ॥ రాజునాజ్ఞ, తటాకంబునుదకము, లక్ష్మీ వల్లభుఁడు.

అచ్చునంబంధి అచ్చికము, సంస్కృతసమ తద్భవ దేశ్య రూప మైన భాష అచ్చ తెనుఁగు.

తెనుఁగుల సమాసంబె అచ్చికం బనంబడు. ఉ॥ తేనియాసతి, చెఱువునీరు, సిరిచెలువుఁడు.

✓సంస్కృత సమంబులకును అచ్చతెనుఁగు పదములకును గలుగు సమాసము మిశ్రితంబనంబడు. ఉ। రాజముద ల, చెఱువు నుదకము, సిరివల్లభుఁడు, సీతమగఁడు, ముజ్జగంబులు.

సమాసంబు లాంధ్రీభాషయందు సామాన్యంబుగ పదివిధంబులు.

| | | |
|---|---|---|
| 1. | ద్విగుసమాసము | 2 విధంబులు. |
| 2. | కర్మధారయము. | 1 విధంబులు |
| 3. | తత్పురుషము. | 8 డిటో |
| 4. | ద్వంద్వము. | 2 డిటో |
| 5. | బహువ్రీహి. | 9 డిటో |
| 6. | ఉపమితము. | 2 డిటో |
| 7. | రూపకము. | 1 విధము |
| 8. | ఉత్తరపదలోపము. | 1 డిటో |
| 9. | అవ్యయీభావము. | 3 విధంబులు |
| 10. | లుగలుక్కలు. | 2 డిటో |

ద్విగుసమాసం బనఁగా సంఖ్యావాచకశబ్దంబు పూర్వపదంబుగా గలది.

అది ఏకవద్భావద్విగువు. } అని రెండువిధంబులు.
అనేకవద్భావద్విగువు }

ఏకవద్భావద్విగుసమాసము. ఉ। ముల్లోకము, ఇరుగడ, ముజ్జగంబులు.

అనేకవద్భావద్విగుసమాసము. ఉ। ముల్లోకములు. ముజ్జగంబులు.

కర్మధారయసమాస మనఁగా - విశేషణంబునకు విశేష్యంబు తోడ సమాసంబు కర్మధారయము. (ఇదియే సమానాధికరణంబు నాఁబడు) ఉదా సరసంపువచనము, తెల్లనిగుఱ్ఱము, మంచిరాజు,

తత్పురుషసమాసం బనఁగా - ద్వితీయాది విభక్తులకు మీఁది పదంబు తోడ సమాసంబు తత్పురుషంబు. ఇది ఉత్తరపదార్థ ప్రధానంబై వ్యధికరణంబునాఁబడు.

ద్వితీయా తత్పురుష సమాసంబునకు. ఉ॥ నెలతాల్పు.

తృతీయా ,, ,, ఉ॥ నెలతక్కువవాఁడు.

చతుర్థి ,, ,, ఉ॥ దేవరమేలు.

పంచమీ ,, ,, ఉ॥ దొంగభయము.

షష్ఠీ ,, ,, ఉ॥ రాను నిశాణములు

సప్తమి ,, ,, ఉ॥ మాట నేర్పరి.

నఞ్తత్పురుషము అనఁగా - సమాసమం దున్న పూర్వపదము అభావం బెఱుఁగఁజేయునది. ఉ॥ అబ్రాహ్మణుఁడు. అసితము, అపాపము. ఇచట పూర్వపదంబగు అకారము అభావంబు.

సంకరతత్పురుష మనఁగా - ఈచెప్పిన సమాసంబులకంటె నన్యంబగునది. ఉ॥ శాస్త్రజ్ఞుఁడు, వేదవిదుఁడు, కావితాల్పు, నెలతాల్పు.

ద్వంద్వసమాసము. పూర్వోత్తర పదంబులు భిన్నార్థకంబులయ్యు పరస్పరాన్వయంబులేనిది ద్వంద్వసమాసము. ఇదియు - ఉభయపదార్థ ప్రధానంబునాఁబడు. అనఁగా- రెండుపదంబుల అర్థమును ముఖ్యముగాఁగలది.

ఇది ఇతరేతరయోగద్వంద్వము
సమాహార ద్వంద్వము. } అని రెండువిధంబులు.

ఇతరేతరయోగ ద్వంద్వసమాసము, ఉ॥ తెల్లిదండ్రిలు, అన్న దమ్ములు, రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు.

సమాహార ద్వంద్వసమాసము. ఉ॥ పాణిపాదగ్రీవము, రథ గజతురగము (రథములును, గజములును, తురగము లును, అని విగ్రహము) నిత్యైక వచనాంతము.

బహువ్రీహిసమాసం బనఁగా - పూర్వోత్తరపదంబులు భిన్నార్థకంబు లయ్యు ఆశబ్దార్థంబుగల దానిం జెప్పనది. ఇదియు అన్యపదార్థము ముఖ్యముగాఁ గలది. ఉ॥ పీతాంబరుఁడు, పీత మగు నంబరము గలఁ వాడు, ముక్కంటి, చలివెలుంగు.

ద్వితీయాబహువ్రీహిసమాసము ఉ॥ ఆరూఢవానరము= వానరము దేని నెక్కినదో యది.

తృతీయా బహువ్రీహిసమాసము. ఉ॥ జితశత్రుఁడు=శత్రు వెవ్వనిచే జయింపఁబడినవాఁడో వాఁడు.

చతు. బ. స. ఉ॥ ఉపహృతపశువు= పశువెవ్వనికొఱకు నుపహారముగాఁ జేయఁబడినదో వాఁడు.

పంచ. బ. స. ఉ॥ పతితపర్ణము=పర్ణ ము దేనివలనఁబడినదో యది.

షష్ఠి. బ. స. ఉ॥ పీతాంబరుఁడు=పీత మగు నంబరము ఎవనికిఁగలదో వాఁడు.

ఉ॥ నలువ – ముక్కంటి – వేవెలుంగు – చలివెలుంగు.

ప్ర. బ. స. ఉ॥ బహుజనము=జన ముదేనియందు బహువో అది.

ఉపమానపూర్వపదబహువ్రీహిసమానము – ఉ॥ సవుతుగ్రీడు.

వ్యతిహారలక్షణ బహువ్రీహిసమానము ఉ॥ శస్త్రాస్త్రి.

దిగంతరాళలక్షణ బహువ్రీహిసమానము ఉ॥ ఉత్తరపూర్వ.

ఉపమితసమానము అనగా–సాదృశ్యమును దెలియఁజేయునది.

ఇది ఉపమానపూర్వపదము, ఉపమానోత్తరపద మని రెండు విధములు.

ఉపమానపూర్వపదము. ఉ॥ పండుమోవి – పండువంటిమోవి. చిగురుమేను– చిగురువంటిమేను.

పండు–చిగురు. ఉపమానములు.

మోవి–మేను. ఉపమేయములు.

వంటి ఉపమావాచకము.

ఉపమానోత్తరపదసమానమనఁగా – ఉపమానమును ఉత్తర పదంబుగాఁగలది. ఉ॥ ముఖపద్మము, చరణకమలములు, మోముదామర, కేలుదమ్మి, (ముఖపద్మము వంటిది.)

రూపకసమానమనఁగా–నొకవస్తువును ఉపమింపఁదగిన వేఱొక వస్తువుగాఁజెప్పట రూపకము. ఇది అవధారణపూర్వపదసమానంబునాఁబడు. ఉ॥ మోవిపండు, మోవియనెడు పండు; మోముదామర, మోమనియెడు తామర; యళిధనము, ధరిత్రీవనిత.

లోపసమాస మనఁగా-ఉత్తరపదము లోపమగు సమాసము. ఇదియ మధ్యమపదలోపము నాఁబడు. ఉ॥ జవ్వాజిసెట్టి -జవ్వాజి (నమ్మ)సెట్టి.

వంటబ్రాహ్మణుఁడు - వంటఁజేయ్రు బ్రాహ్మణుఁడు.

శాకపార్థివుఁడు - శాకపియుఁడగు పార్థివుఁడు.

ఛాయాద్రిమము - ఛాయపర్వతమునుగాఁగల ద్రిమము.

అవ్యయీభావసమాసం బనఁగా మొదటిపదమునర్థము పర్వతమునుగాఁగలది.

అదిఅవ్యయపూర్వపదము.
అవ్యయోత్తరపదము.
నామోభయపదము.
} అని మూఁడువిధంబులు.

అవ్యయ పూర్వపదంబునకు ఉ॥ ఉపకుంభము, అనఁగా కుంభమునకు సమీపము. పరితీదినము, యథాశక్తి.

అవ్యయోత్తరపదంబునకు. ఉ॥ శాకమాత్రిము-కూర వట్టునకు.

నామోభయపదమునకు. ఉ॥ పారేగంగ, మధ్యే సముద్రిము (సముద్రిము యొక్క మధ్యము.)

సమాసంబులెల్ల - లుక్సమాసము, అలుక్సమాసమని రెండు విధంబులు

విభక్తిలోపంబుగలది లుక్సమాసము. ఉ॥ వనచరుఁడు.

అలుక్సమాసమునకు.

ఉ॥ సిద్ధము - యుధిష్ఠిర్యుఁడు, ఆత్మనాత్మతీయుఁడు.

సాధ్యము - పుత్రిసందలివాత్సల్యము.

ఆచ్ఛికము - నీచేతిపోరు, నీతోడుచెలిమి - నావలనినేరము, మిళ్రిము - నాతోడి మైత్రి.

వృత్తివిషయము.

ఏకశేష మనఁగా - సమానవిభక్తులుగల యనేకపదంబులలో నొకటి మిగులునది.

అదిసరూపైకశేషము
విరూపైకశేషము } అని ద్వివిధము.

పరూపైకశేషమునకు ఉ। రాములు.

రాముఁడును, రాముఁడును, రాముఁడును అని విగ్రహము.

ఆచ్ఛికము-గుట్టములు=గుట్టమును,గుట్టమును అనివిగ్రహము.

విరూపమునకు- ఉ। జనకులు=జననియు, జనకుఁడును; పితలు= మాతయు, పితయు మొదలగునవి.

తద్ధితమనఁగా - తద్ధితప్రత్యయములతోఁగూడిన వృత్తి తద్ధిత వృత్తినాఁబడు. నామములమీఁదవచ్చు కొన్నిప్రత్యయములు తద్ధితములు.

అది సార్థకతద్ధితవృత్తి.
స్వార్థికతద్ధితవృత్తి. } అని ద్విధము.

సార్థక మనగా = ప్రకృత్యర్థమునకంటె నన్యార్థము గలఁ.

స్వార్థికమనగా = ప్రకృత్యర్థమునందే వచ్చునది.

సార్థకము. సిద్ధ- ఉ। దాశరథి గుణవంతుఁడు, గుణి, తదీయము, తావకము, గౌరవము, గరిమ.

ఆచ్ఛి- ఉ। గొవ్వతనము, పెద్దతికము, పేరిమి, నల్లన, వేటకాఁడు, వేటకత్తియ, ముక్కిడి ఇత్యాదులు.

స్వార్థికము. సిద్ధ- ఉ॥ ప్రాజ్ఞుండు, బహువటువు విద్వత్కల్పుఁడు
ఆచ్ఛి- ఉ॥ చిత్తుఘుక. నాతుక, చెలికాఁడు. చెలి
కత్తియ.

అపత్యార్థక తద్ధితములు. ఉ॥ దాశరథి, దార్వది, సాగరులు,
మైత్రేయుఁడు, దైత్యులు.

గోత్రార్థకతద్ధితములు. ఉ॥ రాఘవులు, కౌరవులు.

సంబంధార్థకతద్ధితములు. ఉ॥ హైహయులు, సాగరము.

ఏకదేశతద్ధితము. ఉ॥ చేయుఁడు, ధ్యేయుఁడు.

భావార్థకతద్ధితము. ఉ॥ మేలిమి, చిన్నతీకము, గౌరవము

దఘ్నార్థకతద్ధితము. ఉ॥ మోఁకాలిలోలఁది, మోఁకాఁ
బంటి.

మత్వర్థీయార్థకతద్ధి తము. ఉ॥ సాలెత, వగలాడి, ఆటకత్తె,

స్వార్థకతద్ధితము. ఉ॥ ధనికుఁడు, నాతుక, బాంధవులు
నారకము.

శాచ్ఛీల్యార్థకతద్ధితము. ఉ॥ సహిష్ణువు, స్థాస్నువు.

కృద్వృత్తి యనఁగా-కృత్వ్రత్యయములతోఁగూడిన వృత్తి.
కృత్తు లనఁగా-ధాతువులమీఁదవచ్చు కొన్ని ప్రత్యయములు

అది-కారకకృద్వృత్తి
భావకృద్వృత్తి
} అని ద్వివిధము.

కారకకృద్వృత్తి. సీ॥ ఉ॥ పాచకుఁడు, కర్తృపానీయము
స్నానీయము.

ఆచ్ఛి। ఏలిక, ఓడిక, ఆఁక, మొలక, కోరిక. మూఁక, ఆడిక.

అర్థము। పాలకుఁడు, స్తోత్రమ్ము, బంధనము, నవోద్భిదము, వాంఛ, వాంఛితము. సంఘము, నింద.

భావకృద్వృత్తి. ఉ। సి॥ భూతి, భవనము, పాకము, వచనము.

ఆచ్ఛికము— అలుక, కలిమి, అడఁకువ, ఆఁట, కాటు. ప్రకృతము, అలుగు, కలుగు, అడఁగు. ఆఁడు, తఱచు.

మతువ్వమాసము। ధీమంతుఁడు, గుణవంతుఁడు.

మాత్వర్థీయములు. ఉ। గుణి, చక్రి, శూలి, గుణిని, చక్రిణి. రుక్మిణి, పద్మిని.

## తద్ధితోదాహరణములు.

| మూలపదము. | తద్ధితవృత్తి. | అర్థము |
|---|---|---|
| అర్క— | అర్కి— | శనిగ్రహము |
| అంజనా | అంజనేయుఁడు | హనుమానుఁడు |
| అదితి | ఆదిత్యులు | దేవతలు |
| కశ్యప | కాశ్యపి | భూమి-అనూరుఁడు. |
| కద్రువ | కాద్రవేయులు | సర్పములు |
| కురు | కౌరవులు | కురుదేశస్థులు |
| కుంతి | కౌంతేయులు | ధర్మరాజాదులు |
| కృత్తికా | కార్తికేయుఁడు | కుమారస్వామి |
| గంగా | గాంగేయుఁడు | భీష్ముఁడు |

| | | |
|---|---|---|
| జమదగ్ని | జామదగ్న్యుఁడు | పరశురాముఁడు |
| జనక | జానకి | సీతాదేవి |
| జహ్ను | జాహ్నవి | గంగాదేవి |
| తారా | తారేయుఁడు | అంగదుఁడు |
| దక్ష | దాక్షాయణి | సతీదేవి |
| దశరథ | దాశరథి | శ్రీరాములు |
| దితి | దైత్యులు | రాక్షసులు |
| ధృతరాష్ట్ర | ధార్తరాష్ట్రులు | దుర్యోధనాదులు |
| ద్రుపద | ద్రౌపది | పాండవులభార్య |
| పర్వత | పార్వతి | శివునిభార్య |
| పవన | పావని | హనుమంతుఁడు |
| పాండు | పాండవులు | ధర్మరాజాదులు |
| పులస్త్య | పౌలస్త్యులు | రాక్షసులు |
| ప్రచేతస్ | ప్రాచేతసుఁడు | వాల్మీకి |
| బృహద్రథుఁడు | బార్హద్రథుఁడు | జరాసంధుఁడు |
| భగీరథ | భాగీరథి | గంగానది |
| భృగు | భార్గవుఁడు | పరశురాముఁడు |
| భూమి | భౌముఁడు | అంగారకగ్రహము |
| మగధ | మాగధుఁడు | మగధదేశస్థుఁడు |
| మారుత | మారుతి | అంజనేయుఁడు |
| మేనకా | మైనాకుఁడు | ఒకానొకపర్వతము |
| రఘు | రాఘవుఁడు | శ్రీరాముఁడు |
| రావణ | రావణి | ఇంద్రజిత్తు |

| | | |
|---|---|---|
| వల్మీక | వాల్మీకి | ఒకఋషి |
| వాసవ | వాసవి | అర్జునుఁడు - వాలి |
| వ్యాస | వ్యాసి | శుకుఁడు |
| వినత | వైనతేయుఁడు | గరుత్మంతుఁడు |
| వివస్వత్ | వైవస్వతుఁడు | యముఁడు |
| విష్ణు | వైష్ణవము | ఒకమతము |
| సత్యవతి | సాత్యవతేయుఁడు | వ్యాసులు |
| సగర | సాగరులు | సగరునికొమాళ్ళు |
| సుమిత్రా | సౌమిత్రి | లక్ష్మణుఁడు |
| సూర | సౌరి | శనిగ్రహము |
| సోమ | సౌమ్యుఁడు | బుధగ్రహము |

# చతుర్థ పరికరణము.

ఆద్యంతవర్ణములైక్యము సంధినాఁబరు.

సంధినలన పరియోజనము - కావ్యమునందు - అక్షరభావా
ళ్యముచే గ్రంథవిస్తరము గానీక భావపూర్తిగలిగియు
భాషానంగ్రహము గావించుటయే సంధినలని పరియో
జనము.

ఆచ్చికంబున సాధారణంబుగ సంధు లైదువిధంబులు.

1. పూర్వరూపము.
2. పరరూపము.
3 ఆగమము.
4. ఆదేశము.
5. లోపము.

పూర్వరూపసంధి:—పరశబ్దము మొదటియచ్చులోపించి పూర్వశబ్దముయొక్క కడపటియచ్చు సంధియందు నిలుచుటఁబట్టి పూర్వరూప సంధి నాఁబడు. ఉ॥ గొప్ప + అది = గొప్పది.

పరరూప సంధి:—పరశబ్దము మొదటి యచ్చే సంధియందు నిలుచుటఁబట్టి పరరూపంబు నాఁబడు.

ఉ॥ రాముఁడు + అతఁడు = రాముఁడతఁడు.

ఆగమసంధి:—ముందున్న యక్షరమును పోఁగొట్టక వచ్చునది.

ఉ॥ వారియతఁడు, ధీరురాలు, రాము నాజ్ఞ, గండుంగోయిల, చిగురుటాకు, వచ్చునచ్యుతుఁడు.

ఆదేశసంధి:—ముందున్న యక్షరమును పోఁగొట్టి వచ్చునది.

ఉ॥ నన్నుఁ + వేలె = నన్నేలె, నీచేఁ ద్రవ్యము. నావలని కార్యము, చెంగలువ, వానితోడిచెలిమి, దీని నలుక్కుఁదురు.

## చతుర్థ ప్రకరణము.

లోపము:—ఉచ్చారణకు వర్ణాభావంబు. ఉ॥ ఎందేడెందము.

### తత్పురుషసంధులు.

దీర్ఘసంధి:—రెండును తత్పురుషపదంబులై, అ-ఇ-ఉ లకు సజాత్యచ్చులు పరంబగుచో నారెంటికి నాక దీర్ఘమాదేశంబగు. ఉ॥ రామానుజుఁడు, గిరీశుఁడు, గురూత్తముఁడు

ఏకాదేశసంధి, గుణసంధి.—అ, ఆ వీనికి విజాత్యచ్చులు పరములగునేని ఆరెంటికి నాదేశంబుగ ఏకారము గాని, ఓకారముగాని స్థానాంతర్యముంబట్టి వచ్చును. ఆద్గుణః ఉ॥ రమ+ఈశుడు=రమేశుఁడు, ఈశ్వర+ఉక్తి=ఈశ్వరోక్తి.

వృద్ధిసంధి:—అ, ఆ, వీనికి ఏకార ఓకారములు పరంబగుచో నారెంటికి క్రమంబుగ ఐకార ఔకారంబు లాదేశంబగు. ఇదియు వృద్ధిసంధి నాఁబడు.

ఉ॥ పర్వత+ఏకవచనము=పర్వతైకవచనము.
దంత+ఓష్ఠము=దంతౌష్ఠము.
(అదేఙ్గుణః — వృద్ధిరాదైచ్)

ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ వీనికి విజాత్యచ్చులు పరమగుచో ఇ, ఈ లకు యకారము, ఉ, ఊ లకు వకారము, ఋ, ౠ లకు రేఫము, పరశబ్దాద్యచ్చుతోఁజేరి యాదేశంబగు. ఉ॥ ఇతి+ఆదులు=ఇత్యాదులు. బహు+ఆశ=బహ్వాశ. పితృ+అర్థము=పిత్రర్థము.

## తత్సమపదంబులకు వచ్చు ప్రత్యయములు.

| ఏక | ద్వి | బహు. | |
|---|---|---|---|
| సు | ఔ | జస్ | ప్రథమావిభక్తి |
| అమ్ | ఔట్ | శస్ | ద్వితీయావిభక్తి |
| టా | భ్యాం | భిస్ | తృతీయావిభక్తి |
| డే | భ్యాం | భ్యస్ | చతుర్థీవిభక్తి |
| జసి | భ్యాం | భ్యస్ | పంచమావిభక్తి |
| జస్ | ఓస్ | ఆమ్ | షష్ఠీవిభక్తి |
| ఙి | ఓస్ | సుప్ | సప్తమీవిభక్తి |

## తత్సమక్రియలకుఁ జేర్చబడు ప్రత్యయములు.

| | ఏక. | ద్వి | బహు | |
|---|---|---|---|---|
| ప్ర. పు. | తిప్ | తస్ | ఝి | పరస్మైపది. |
| మ. పు. | సిప్ | థస్ | ధ | |
| ఉ. పు. | మిప్ | వస్ | మస్ | |
| ప్ర. పు. | త | ఆతామ్ | ఝ | ఆత్మనేపది. |
| మ. పు. | థాస్ | ఆథామ్ | ధ్వమ్ | |
| ఉ పు. | ఇట్ | వహి | మహిఙ్ | |

## అర్థానుస్వార భావాభావంబుల వలనఁ గలుగు నర్థభేద వివరణము.

| | |
|---|---|
| ఈఁడు | ఇచ్చువాఁడుకాఁడు |
| ఈడు | పరివయస్సు |
| వీఁచుట | బాధించుట |

| | |
|---|---|
| ఏచుట | పెరుగుట |
| ఏఁడు | సంవత్సరము-ఎవ్వఁడు |
| ఏఁడు | నప్తసంఖ్య |
| కాఁక | వేఁడిమి |
| కాక | కావుత-బ్రోట-లేక |
| కాఁచుట | కాపించుట |
| కాచుట | రక్ష-జాగర్తి-ఫలోత్పత్తి |
| కాఁడు | అగుటలేఁడు |
| కాడు | అడవి-శ్మశానము |
| కాఁపు | వసించువాఁడు |
| కాపు | రక్ష-ఫలోత్పత్తి |
| చేఁత | చేయుట |
| చేత | హస్తమున - తృతీయావిభక్తి |
| తోఁచుట | తడుపుట - స్ఫురించుట |
| తోచుట | తోఁపాడుట |
| నాఁడు | ఆ దినము |
| నాడు | దేశము |
| పాఁడి | క్షీరసమృద్ధి |
| పాడి | ధర్మము |
| పూఁచుట | పూనుట |
| పూచుట | వికసించుట |
| పోఁక | కర్రిముకము |
| పోక | గతి - పోవక |

| | |
|---|---|
| పోఁగు | తంతువు -కర్ణభూషణము |
| పోగు | రాశి |
| మూఁడువు | మూఁడినది |
| మూడువు | పొథము |
| రాఁడు | వచ్చువాఁడు కాఁడు |
| రాడు | కంబము |
| లాఁగు | దాటు |
| లాగు | టీతి |
| వాఁచుట | వాగించుట |
| వాచుట | ఉబ్బుట |
| వాఁడు | ఆపురుషుఁడు |
| వాడు | క్లాంతి |
| వీఁడు | ఈపురుషుఁడు |
| వీడు | పట్టణము |
| వేఁగుట | వేయించుట |
| వేగుట | ప్రభాతమగుట |

రేఫ అకారంబులంగలుగు నర్థభేద వివరణము.

| | |
|---|---|
| అర | పగము |
| అఱ | గది |
| ఆరుట | ఉపశమిల్లుట - నెఱియుట |
| ఆఱుట | ఉపశమిల్లుట |
| ఆరు | రోమావళి |

| | |
|---|---|
| ఆఱు | షట్సంఖ్య |
| ఎర | మేఱ |
| ఎఱి | ఎఱ్ఱనిది |
| ఏరు | ఎడ్లజత - నొప్పి |
| ఏఱు | నది |
| కర | తీరము |
| కఱి | వల్లనిది |
| కరచుట | కరగించుట |
| కఱిచుట | నేర్చుట - కొఱుకుట |
| కాసు | కాలము - వల్లనిది |
| కాఱు | సాంబ్రాము - పరుషము |
| కొరవి | కురవము |
| కొఱవి | కాలినకట్టె |
| క్రోర | గిన్నియు |
| క్రోఱ | దంష్ట్రి |
| తరి | త్యజించుట |
| తఱి | కాలము |
| తెర | జవనిక |
| తెఱ | తెఱుపి |
| నీరు | జలము |
| నీఱు | భస్మము |
| పరి | ఆవృత్తి |

## పర్వలక్షణసార సంగ్రహము

| | |
|---|---|
| పటి | ఖండము |
| పెర | మధుకోశము |
| పెటి | అన్యము |
| మరి | ఆవృత్తి |
| మటి | పునరర్థము |
| మరుగుట | అలవాటుపడుట |
| మణుగుట | మాటుపడుట |
| రిక్క | నక్షత్రము |
| టిక్క | ధ్వనివిశేషము |
| రేకు | పుష్పచ్ఛదము |
| టేకు | ఈఁకె |
| వేరు | మూలము - లాంటి |
| వేఱు | అన్యము |

# పంచమపరికరణము.

## అలంకారసారసంగ్రహము.

### కావ్యస్వరూపము.

కావ్యేందిరకు శబ్దార్థంబులు దేహమును, ధ్వన్యాదులు ప్రాణములును, ఉపమాద్యలంకారములు భూషణంబులును, శ్లేషాదులు గుణంబులును, కైశికాద్యదులు వృత్తులునుగా భావయందుఁ బ్రకాశించుచుండఁగాన, నయ్యవి విద్యార్థుల కర్థంతోపయుక్తం బగటంజేసి సంగ్రహంబుగ వివరించెద.

తేటగీ॥ ఇంకఁ గావ్యస్వరూపంబు లేర్పరింతు
విగతదోషంబులును గుణాన్వితము ఒధిక
లసదలంకారభావోపలక్షితములు
నైన శబ్దార్థములు కావ్య మనఁ జెలంగు.

శబ్దార్థంబులనఁగా-అపర్యుక్తము, అపుష్టార్థము లోనగు పదగత సప్తదశ దోషంబులచేతను-అపార్థము, వ్యర్థము లోనగు అగకాష్టాదశ దోషములచేతను దూషితంబులుగాక, మాధుర్య సౌకుమార్యాది గుణంబులచేతను, ఉపమాద్యలంకారములచేతను, శోభితంబులగునవియ శబ్దార్థంబులు నాఁ బరగు. అయ్యవి గలదియే కావ్యం బండ-ఁ

కం॥ తనువగు శబ్దార్థంబులు
ధ్వని జీవ మలంక్రియావిధానము సొమ్ముల్
తనరు గుణంబులు గుణములు
ఘనవృత్తులు వృత్తులార కావ్యేందిరకున్॥

శబ్దము మూడుఅంగు:—వాచకము, లక్షణము, వ్యంజకము అని.

అర్థము త్రివిధంబు:—వాచ్యము, లక్ష్యము, వ్యంగ్యము అని.

తే॥గీ॥ అందు వాచకలక్షణవ్యంజకంబు
లనఁగ శబ్దవ్రపంచంబు వినుతికెక్కఁ
ద్రివిధమై యర్థజాతంబు దేజరిల్లు
నవని వాచ్యంబు లక్ష్యంబు వ్యంగ్య మవఁగ॥

శబ్దవృత్తులు మూఁడు:—అభిధ, లక్షణ, వ్యంజన.

తే॥గీ॥ శబ్దవృత్తులు నభిధ లక్షణ యనంగ
వ్యంజన యనంగఁ బెనుపొందు నందు నభిధ
నతతసంకేతితార్థగోచరసుశబ్ద
ధామమై యోగరూఢి భేదములఁ జెలఁగు॥

1. సంకేతితార్థగోచరమైనది అభిధ. అది - యోగము, రూఢి అని రెండువిధంబులు.

యోగమనఁగా - అవయవార్థసంబంధముగలది. రూఢి నముదాయశక్తి యోగమూలాభిధకు-ఉ॥రామమూర్తి రాజ్యమేలుచుండ భూమికి వసుమతియు, రత్నగర్భయు నను నామములు సార్థకంబు లయ్యె.

రూఢిమూలాభిధకు - ఉ॥ శ్రీకృష్ణుఁడు కులమణియై, రివుకు లగ్గిరికులిశమై పరికాశించెను. అను వాక్యమునం గల కులాదిశబ్దములన్నియు రూఢములు.

2. లక్షణ అనఁగా - వాచ్యార్థం బొడగూడమిచే తత్సంబంధి యగు నర్థమునందు నారోపితమైన శబ్దవ్యాపారంబు.

అది- జహల్లక్షణ, అజహల్లక్షణ యని రెండువిధంబులు.

జహల్లక్షణ యనఁగా - వాచ్యార్థమును విడుచునది.

అజహదర్థయనగా - వాచ్యార్థమును విడువనిది.

జహల్లక్షణకు- ఉ॥ గంగయందు గొల్లపల్లె. అనుచోఁ బ్రవాహరూపమగు గంగ, గొల్లపల్లె కాధారము కానేరదు.

కాన ముఖ్యార్థమువిడిచి, గంగాశబ్దముచే గట్టు బోధ యగుచున్నది. ఇట్లు జగములు నంతసిల్లె, రివువట్టనావరు ల్వడఁకె.

అజహదర్థమునకు- ఉ॥ కోదండపఙ్క్తులు వచ్చెను. అనుచో సాహచర్యోపసంబంధమును బట్టి విండ్లను ధరించిన యోధులును, తత్సహచరులును బోధింపఁబడుటంజేసి వాక్యార్థంబు విడువనిదయ్యెం.

వ్యతిరేకలక్షణకు- ఉ॥ నీవలెఁ బరోపకారము గావించెడు వాఁడు గలఁడె ఖలయీధరణిఁ. ఇందు ఖలునకు పరోప కారము విరుద్ధముగాన ఉపకారశబ్దము వాచ్యవిపరీతమ గు నపకారశబ్దమును బోధించుచున్నది ఇందు భేదంబులు పెక్కులు గలవు.

3. వ్యంజన—పదంబు లన్వితంబు లగుచుండఁగా విలక్షణం బగు నర్థాంతరవిషయమైన శబ్దవ్యాపారము, వ్యంజనము. ఉ॥

కం॥ అరిదరకరుఁడై సుమనో
వర భరణ ధురీణుఁడై యువాదిత లక్ష్మీ
స్థిరవాన భాసురుండై
నరసింహుఁడు వొల్చుఁ ద్రిభువన స్తుతమహిమన్.

కావ్యవృత్తులు నాలుగు.

కైశి. శృంగారకరుణారసంబులు గలది.
ఆరభటి. రౌద్రీభీభత్సరసంబులు గలది.
సాత్వతి. వీరభయానకరసంబులు గలది.
భారతి. హాస్యశాంతాద్భుతరసంబులు గలది.

తే॥గీ॥ కైశికి చెలంగు శృంగారకరుణలందు
నారభటి రౌద్రీభీభత్సవాణియగు
వలరు భారతి హాస్య శాంతాద్భుతముల
నమరు సాత్వతి వీరభయానకముల.

రీతులు మూఁడు.

వైదర్భి-మృదులబంధమై, కఠినచలైన సమానములు గలది. ఉ॥

శా॥ఆలావణ్య మగణ్య మాగుణగణం బవ్యాజ మాతేజ ము
ద్వేలం బా వినయం బమేయతరమావీర్యం బనిర్వాచ్య మా
యాలావం బతి నిత్య మావితరణం బాశాంతవిశ్రాంత మా
శీలంబార్జవమూల మెన్నఁదరమే శ్రీనారసింహేందునిన్.

(అనుసరూపాలీకాను కృతి వృత్తి)

గాఁడి—తీక్ష్ణబంధముతోడ నిడుపైన పదానములు గలది. ఉ।

శా। అంభోరాశిగభీర యోబయ నృసింహా నీరణోదస్తదో
స్తంభోత్తంభిత బృంభితాసిలతికా సంరంభ సంభావనా
దంభానర్గళదుర్గదుర్గమమదోద్యద్దుష్టదృప్తారికా ట్టుంభ
చ్ఛుంభనిశుంభసంభ్రమహరా స్ఫూర్తిం విజృంభించురా.

పాంచాలి - ఉభయలక్షణంబు గలది. ఉ।

శా। ఆరూఢిం దపమాచరించెదవు చంద్రాయుల్లమందాకినీ
తీరక్షోణి తటి న్మహోనట జటాతీరాటవీవాటిలో
భీరబ్రుంబగు మేనియంకసు హరింపన్వోడి యింతేల నీ
కారాధింపఁగరాదె యోబయనృసింహాధ్యక్షనత్కీర్తుల.
(పర. 3వ పుట)

పాకములు మూడు:— ద్రాక్షాపాకము, కదళీపాకము, నారికేళపాకము.

ద్రాక్షాపాకమనగా - లోపలను వెలుపలను స్నిగ్ధంచుచున్న రసముగలది. ఉ।

క। వాలిక లై వెలిదమ్ముల
పోలిక లై చందమామ పులుఁగులకును దా
మేలిక లైన నిరీక్షణ
మాలికల నృసింహుఁ జూచె మదవతి వేడ్కన్.

కదళీపాకము- ద్రాక్షాపాకముకంటెఁ గఠినము, నారికేళపాకముకంటె మృదువై కొంచెము యోజించినంతన చల్లుచూరునది. ఉ।

సీ॥ మందారమకరంద మాధుర్యమునఁదేలు
మధువంబుఁబోవునే మదనములకు
నిర్మలమందాకినీ వీచికలదేలు
రాయంచజనునె తరంగిణులకు
లలితరసాలపల్లవాదియై సొక్కు
కోయిలదేరునే కుటజములకు
పూర్ణేందుచంద్రికా స్ఫురితచకోరకం
బరుగునే సాంద్రనీహారములకు
తే॥ గీ॥ అంబుజోదర దివ్యపాదారవింద
చింతనామృతపాన విశేషమత్త
చిత్త మేరీతి నితరంబు జేరనేర్చు
వినుతగుణశీల మాటలు వేయునేల.

నారికేళపాకమునఁగా-లోపలగూఢమైనరసాతిశయముగలది.

మ॥ వరభూషాదులపై మనం బిడక దృగ్వ్యాపార మెంతేఁ బరా
పర సందర్శన నాతిభిన్నమయి చూపట్టంగఁ గార్యాంతర
స్మరణంబేమియు లేక నిశ్చలత నీ సాంగత్యముం గోరి మా
హరిణీలోచన యాత్మయందు నరసింహా నిన్ను భావించెదా.

శయ్య అనఁగా - పదంబులపోలిక యొక్కటియై భిన్నార్థకం
బులై యుండునది. ఉ॥
క॥ రతిపతివో చెలువున భా
రతిపతివో నుతగుణాభిరామతఁ రామ
క్షితిపతివో ధర నోబ
క్షితిపతి నరసింహ శౌర్యజితనరసింహా.

ధ్వనియనఁగా - నొకభావము చెప్పుటచే వేఱొకయర్థము స్ఫురించుట. ఉ॥

సీ॥ తలయెత్తుకొనఁగల్గే గులమువారలలోనఁ
బదినూరుశిరముల పావరేని
కనుపమచ్ఛాయావిహార మొదఁగఁగల్గే
జిమ్మచీఁకటిమ్రింగు నెమ్మొకాని
కమృతాబ్ధిలో నిదుర యువధరింపఁగఁగల్గె
వెలిదమ్మి పొక్కిటి వేల్పుసామి
కలమహానటజటావలభి నుండఁగఁగల్గె
నెలకొన్న చల్లనివెలుఁగువాని

తే॥ గీ॥ కచ్ఛుర భువనాతిశాయి వైభవవిభూతిఁ
బూని జగదేకజేగీయమానుఁడైన
యోబభూపాలు నరసింహుఁ డుర్వియందు
నవతరించి శుభస్ఫూర్తి నతిశయిల్ల.

ఉ॥ ఆదిశేషుఁడు తలయెత్తుకొని నెమ్మదినుండ ఘటించెను. అనగా రాజు భూభారమును వహించుటవలన అనునది ధ్వని.

కావ్యము మూఁడు విధంబులు, ఉత్తమ మధ్య మాధమంబులని. వ్యంగ్యప్రధానమైనది ఉత్తమము. అది ధ్వనియనఁబడు. అప్రధానమైనది మధ్యమము. అది గుణీకృతవ్యంగ్యమునఁబడు. అమ్మటమైనది అధమము. అది చిత్రమనియుఁ జెప్పఁబడును.

మహాకావ్యము, ఉపకావ్యము అని రెండు విధంబులు.

మహాకావ్యలక్షణము. ఉ॥

క॥ పురసింధు నగర్వ్విన శశి
సరసీ వన మధు రతివ్రిసంగ విరహములో
పరిణయ తనయోదయ నయ
విరచన యాత్రాజి దూత్య విభువర్ణనములో.

ఈయష్టాదశలక్షణంబులఁ గొఱంతవడినది యుపకావ్యము.

ఇతిహాసము, పురాణము, వ్రిబంధము, అని మూండాక భేదంబు గలదు.

ఇతిహాస మనఁగా - పారంపర్యోపదేశముగల పూర్వ చరిత్రము. శ్రీరామాయణ భారతాదులు.

పురాణ మనఁగా - పూర్వమంజైనది. వ్యాసప్రోక్తమైన పద్మాదులు.

వ్రిబంధము అనఁగా - ఇంచుకసత్యమైన రచనగలది. కాదంబర్యాదులు.

అలంకారములనఁగా - కావ్యశోభాకరములైన ధర్మములు. ఇవి శబ్దాలంకారములు, అర్థాలంకారములని రెండువిధంబులు.

అందు శబ్దాలంకారములు.

ఛేకానుప్రాసము.

వృత్యనుప్రాసము.

లాటానుప్రాసము.

యమకము.

ముక్తపదగ్రస్తము.

సింహావలోకనముక్తపదగ్రస్తము - మొదలైనవి.

ఏకానుప్రాసమనఁగా - ఎడతెగక రెండేసి యక్షరంబులు
ఆవృత్తి నియమము తప్పక చెప్పనది. ఉదా।

పంచచామరము.

స్ఫురత్కృపాబల ప్రతాపభూతిధైర్యభూధరా
ప్రిరంగదానబుద్ధివైఖరి స్ఫురిస్ఫురిద్గుణా
హరుద్ధహద్ధగిద్ధగిద్ధ స్మహాహవాలు స్మలు వ్రిమా
గురుస్ఫురద్ధ జయింతువోఁదగు స్మృసింహభూవరా.

వృత్యనుప్రాసమనఁగా - సంఖ్యానియమములేక ఒకటి, రెండు,
మూఁడు లోనగు వర్ణములకు బునరుక్తిగలిగినది. ఉ।

చం పముదవిపక్షశిక్షణవిచక్షణ దక్షణదోరనక్షణ
భ్రమదసిదుర్నిరీక్షణసమరక్షవితక్షితపక్షతక్షర
త్సమధికశోణితక్షరకృతక్షణరక్షితపక్షిలోక నిర్గసల
దశాక్షుఁ డేలు బలగౌరవసింహ నృసింహ భూవరా।

భాషానుప్రాస మనఁగా - శబ్దార్థభేదములేక, తాత్పర్యభేద
మాత్రము గలిగిన శబ్దార్థముల పునరుక్తి. ఉదా।

సీ। కమలాక్షు నర్చించు కరములు కరములు
శ్రీనాథువర్ణించు జిహ్వ జిహ్వ.

కరములు మొదలగు పునరుక్తశబ్దములకు సఫలములగు కరము లని భావము. యమకమనగా- శబ్దభేదము లేక, అర్థభే ధము గలుగునట్లు చెప్పిన పాదంబులే మరలచెప్పుట. ఉ॥

క॥ కోరా యోబన్యపాల క
మారా మను మదననమరమాధుర్యుఁడవై
ధీరా నృసింహ కూడితి
మారామను మదననమరమాధుర్యుఁడవై.

ముక్తపదగ్రస్తముఅనగా - పాదాంతమందలి పదమునే తర్వాతి పాదాదియందు నియమము తప్పక నిలిపి యర్థభేదము దోఁపఁజెప్పుట. ఉ॥

క॥ సుదతీ నూతనమదనా
మదనాగ తురంగ పూర్ణమణిమయ నదనా
నదనామయ గజరదనా
రద నాగేంద్రనిభ కీర్తిరన వరసింహా.

సింహావలోకనము క్తపదగ్రస్త మనఁగా-పద్యాంతమందలి పద ము, అపద్యాదిపదము తో సమన్వయ మగునట్లు పాదాం తపాదాది ముక్తపదతగ్రస్తముగఁ జెప్పుట. ఉ॥

క॥ మనవేటికి నూతనమా
తన మాయెడఁ బ్రేమ తనకుఁ దక్కితి వనుమా
వను మానక దయుదనరం
దనరంతులు మాని నరసధవు రమ్మనవే-

## అర్థాలంకారములు.

అవతారిక.—కావ్యలక్ష్మికి భూషణంబులై తేజరిల్లు నలంకార శతంబునందు సుఖావబోధంబుగఁ గొన్నింటిం బ్రదర్శింపఁబడియె.

1. పూర్ణోపమాలంకారము— ఉపమానము, ఉపమేయము, సాధారణధర్మము, ఉపమానవాచకము ఈనాల్గును గలది పూర్ణోపమయునియు, అందొక్కఁడు లుప్తయవడుచో లుప్తోపమాలంకారం బండ్రి. ఉ॥ శ్రీకృష్ణా! నీకీర్తి హంసాంగనవలె స్వర్గంగలో నవగాహనముఁ జేయుచున్నది.

కీర్తి—ఉపమేయము.
హంసాంగన—ఉపమానము.
వలె—ఉపమావాచకము.
స్వర్గంగావగాహనము—ధర్మము.

2. లుప్తోపమ— చందమ్రినివంటి మోము. ధర్మలుప్తము, ఇట్లు తల నూహ్యంబు.

3. అనన్వయాలంకారము— ఉపమాన ఉపమేయములు ఒకవస్తువేయగుట. ఉ॥ గగనము గగనాకారము. సాగరము సాగరతుల్యము.

4. ప్రతీపాలంకారము— ఉపమాన వస్తువునకు, ఉపమేయకల్పనము. ఉ॥ నీకన్నులకు సమము కమలములు. నీముఖమునకుఁ దుల్యుఁడు చందుఁడు.

5. రూపకము- వస్తువునందు వస్త్వంతరారోపణము. ఉ॥ శత్రు పురములను దహించుటవలన నితఁడు శివుఁడే.

6. ఉల్లేఖాలంకారము- ఒకవస్తువునందు వస్త్వంతర గుణారోపణము ఉదా॥ ఈరాజు శత్రుస్త్రీలకు యముఁడై, స్త్రీలకుఁ గాముఁడై, యాచకులకుఁ గల్పతరువై యున్నాఁడు.

7. అపహ్నవాలంకారము- ఉపమేయవస్తువు గాదని యుపమా నవస్తువునే నిర్ణయించుట. ఇది చంద్రబింబముకాదు, ఆకాశగంగయందలి పుండరీకము.

8 భ్రాంతిమదలంకారము- శుక్తిని రజితమనియు, రజ్జువు సర్పమనియు భ్రాంతిఁజెందుట. ఉ॥ మధుపాన పరవశ మగు భృంగము నీముఖము కమల మని భ్రమించి తిరుగుచున్నయది.

9. ఉత్ప్రేక్షాలంకారము- స్వతస్సిద్ధమైయుండు గుణమును హేత్వంతరముచేఁ దాత్పర్యకల్పనఁ జేయుట్ట. ఉ॥ నీముఖసామ్య మపేక్షించి చందుఁడు కమలవిరోధి యయినాఁడు సుమీ. కమలము నీసద సాయుజ్య మపేక్షించి కాఁబోలు జలమందే నిలిచి తపంబొనర్చుచున్న దో యన్నటు లున్నది.

10. అతిశయోక్త్యలంకారము- సంబంధములేని వస్తువుతోడ సంబంధకల్పనాతిశయవర్ణనము. ఉ॥ ఈపట్టణపు సౌధాగ్రములు చంద్రమండలములను స్పృశించుచున్నవి. ప్రియుని వియోగవార్త విన్నమాత్రాన నే నాయికకు ఉంగరము కంకణమాయెను.

11. తుల్యయోగితాలంకారము- ఇష్టానిష్టవస్తువుల రెంటి యందును దుల్యత్వ మభివర్ణించుట. ఉదా॥ ఈరాజు మిత్ర శత్రువులయందు పరాభూతిని దానముచేయుచున్నాడు.

పరాభూతికి- అధిక్షేపార్థము, పరాభవము అని అర్థద్వయము.

ఓరాజా! నిశ్యాగము నీయుద్ధము ఈరెండును పరులను దేహి అనునీక రక్షించును.

దేహి- ఇమ్ము, శరీరముగలవాడు అని అర్థద్వయము.

12. దీపకాలంకారము- ఉపమానోపమేయములకు నేకధర్ముగా నభివర్ణనము. ఉదా॥ గజము మదముచే బ్రకాశించుచున్నది. రాజు ప్రతాపంబుచే బ్రకాశించుచున్నాడు.

13. దృష్టాంతాలంకారము- బింబ ప్రతిబింబమువలె భిన్నవస్తువులగు నుపమానోపమేయముల సాధారణధర్ముమువేఱుగా వాక్యద్వయముచే దెల్పుట. ఉ॥ ఓ రాజా! నీవే కీర్తిమంతుండవు, చంద్రుడే కాంతిమంతుడు.

14. వ్యతిరేకాలంకారము- ఉపమానవస్తువునకు విరోధముగా ఉపమేయంబునకుఁ గల్పించుట. ఉదా॥ సత్పురుషులు పర్వతములవలె ఘనతవహించినవారు. అంతియగాదు ప్రకృతి కోమలులు.

15. వినోక్తి- వస్త్వంతరము లేమిచే నింద్యము, వస్త్వంతరము లేమిచే రమ్యము నగునది. ఉదా॥ 1. విద్య ఘనతనొంది

నదియైనను, వినయసంపత్తి లేమిచే నదోషమే.
2. ఓరాజా! నీయోలగము దుష్టులకూడిక లేమిచే బ్రకాశించుచున్నయది.

16. పరికరాలంకారము- అభిప్రాయగర్భముగా వాక్యార్థబోధకంబు. ఉదా। చతుర్విధపురుషార్థములుచతుర్భుజుడగు విష్ణువే యీఁగలఁడు. అనుచో అన్యులుగారు అనునది గర్భము.

17. శ్లేషాలంకారము- ఒకవాక్యంబునకే అర్థాంతరముగలుగ జెప్పనది. ఉదా। సర్వదోమాధవఃపాయాత్తనియె.
1. సర్వార్థప్రదుండగు క్రియాన్వితి రక్షించుగాత.
2. ఉమాపతియగు శివుఁ డెల్లప్పుడు రక్షించుగాత.
అని రెండర్థములు.

18. అన్యాపదేశకాలంకారము- ఉ। ఓ భృంగమా! అతిమృదువై పరిమళమకరందవిశిష్టమగు వుమ్మలతను విడిచి, కంటకవిశిష్టమై నిమ్మలకారియగు కేతకీముకుళమపేక్షించెదవు. ఏమిప్రయోజనము? అనుటవలన, అన్యార్థము గర్భము.

19. నిందాస్తుత్యలంకారము- పొగడికను నిందించుటవలెఁదో వఁజెప్పట. ఉదా। ఓగంగానదీ! నీవు మహాపాపులను స్వర్గగతులను జేయుచున్నావు. యుక్తమేనా? అనఁగాఁ బ్రభావాతిశయము గమ్యము.

20. స్తుతినిందాలంకారము- నిందను బొగడికవలెఁ దోఁపజెప్పట. ఉదా। ఓబ్రహ్మా! నీవు యోగ్యుఁడవే, శివుఁడుమాత్ర

మే నింద్యుఁడు. వీలయునఁగా, నీశిరంబులలో నొక్కటి
యే హరించినాడు గాన.

ఓచెలీ! నాపతిని బిలుప్రమనఁగాఁ బోయిదంతక్షతనఖక్షతా
దులవలన బహుళశ్రమ నొందితివి మంచిపరోపకారిణివే.

కం॥ అనమరిణరంగమున నీ
యసినటి నటియింపఁ గరుల హరుల న్నిరులఁ
బెన నొనఁగు నొర యెంతటి
రసికుఁడు నీవైరి యోబరాజన్యసింహా.

21. ఆక్షేపాలంకారము- ఇతరుఁడు చేయుకార్యము నధిక్షేపించి తన కనభీష్టము నాటఁజెప్పుట. ఉదా॥ ఓప్రాణనా యకా! వదలి పోవుచున్నాపుగదా, నాజన్మము నీయు ద్దేశ్యదేశంబుననే కలుగుగాక.

22. విరోధాభాసాలంకారము- వాక్యద్వయంబునకు అన్యోన్య విరుద్ధంబులయ్యు అర్థాంతరమువలనఁ బరిహారముదోఁప వర్ణించుట. ఉ॥ ఈవెన్నెల హంసపరికాశదూరంబుగా కుండియు, హంసపరికాశదూరంబై. ఇది విరోధము.

రాయుంచల వెలుఁగునకు డగ్గరి, సూర్యపరికాశమునకుదూర మను నర్థాంతరము, పరిహారము.

23. విభావనాలంకారము- కార్యమునకంటె కారణము విరుద్ధ ముగాఁజెప్పుట. ఉ॥ చల్లనైన చంద్రికిరణములు మగు వలను మిగుల తపింపఁ జేయుచున్నవి.

24. విభావనాలంకారభేదము- కారణమువలన కార్యముపుట్టు ట క్రియము. అట్లులేక కార్యమునుండి కారణ మభివ

ర్ణనము. ఉదా॥ రాజా! నీహస్తమనియెడు కల్పవృక్ష మునుండి యశఃపయోరాశి జనితమై వ్యాపించియున్న యది.

25. అసంగత్యలంకారము- కార్యకారణములు భిన్నదేశగత ములుగా నుండునది. ఉ॥ మేఘములచే విషము పానము సేయఁబడియె. విరహిణులు మూర్ఛితులైరి.

విషమనఁగా-జలము-కాలకూటము.

మేఘదర్శనము-ఉద్దీపకము.

ఒకఁడు విషపానముచేయ వేరొకఁడు మూర్ఛనొందుట యసంగతి.

26. అన్యోన్యాలంకారము- పరస్పర మపకారత్వము అభివర్ణించుట ఉ॥ చందునిచే రాత్రి, రాత్రిచేఁ జందుఁడు పరిభాశింపనయ్యె.

27. కారణమాలికాలంకారము - కారణపదంబు లొకటి కొకటి వరుస నెలకొనునట్లు అభివర్ణనము. ఉ॥ నీతిచేత సంపద, సంపదచేఁ ద్యాగము, త్యాగముచే యశమును కలుగును.

28. సారాలంకారము- పూర్వపూర్వపదంబులకంటె, నుత్తరోత్తరపదంబు లుత్కృష్టంబుగ వచించుట. ఉ॥ మకరందము మాధుర్యము. దానికంటె అమృతము, దానికంటె కవివాక్కును అతిమాధుర్యము.

29. కావ్యార్థాపత్త్యలంకారము- ఒక నిదర్శనవస్తు తిరస్కారమువలననే సమమగు నితరవస్తు తిరస్కారమును వచిం

పకయే బోధ్యమగుట. ఉ॥ నీముఖమునకే చందుర్డు డయింపఁబడియె. అనఁగా-నీకళకమల మెంతమాత్రము.

30. కావ్యలింగాలంకారము- సార్థకమైన కారణవాక్యముచే గార్యము నిరూపించుట. ఉ॥ ఓమన్మథజడుఁడా, నావలన పరాజయము నొందితివిగదా, ఎట్టులన, నాచిత్తంబున ముక్కంటిగలఁడుగాన.

31. అర్థాంతరన్యాసాలంకారము - తాను నిర్గుణము గల దయ్యు, గుణవత్సాంగత్యమువలన, గౌరవంబు నొందుట. ఉదా॥ పువ్వమాలికతోడి కూడికవలన సూత్రము నయితము శిరోవహమయ్యె.

32. సంభావనాలంకారము- ఇతరుని గుణముల నభివర్ణనముఁ జేయుటకుఁ దన కశక్యతను సూచించునది. ఉదా॥ ఓరామా, నీదు శౌర్యాదిగుణములు వర్ణింప ఆదిశేషుఁడే శక్తుఁడు. అనఁగా తానేకముఖుండనియు, సతఁడు సహస్రముఖుం డగుటచే శక్తుఁ డనుట.

33. పర్యాప్తాలంకారము - కార్యసిద్ధికివలయు సుపకరణ సంపాదనయందే తత్ఫలసిద్ధియగుట. ఉదా॥ ధననిక్షేపము చూచుకొఱకు అంజనమునిమిత్తము మూలికను దర్పైశ్వచోటనే నిక్షేపము దొరకె ననుట.

34. అవజ్ఞాలంకారము- అధికాశ్చర్యంబుగల్గియు, ఫలాభావాభివర్ణనము. ఉదా॥ పడి సముద్రమునందు ముంపఁబడియుఁ బరిమితిజలమాత్రలాభమొందెనుగాని బహుజల లాభ మొందదనిదయ్యె.

35. లేశాలంకారము - గుణమునందు దోష మభివర్ణనము. ఉదా॥ ఓ శుకమా! సమస్తపక్షులు, యథేచ్ఛా వృత్తిలిగి సుఖంచుచున్నవి. నీవు ఈపంజరమను బంధము చేయుటకు నీకుగల మధురవాక్కులే కారణమో! నిలుకడగా రాజాస్థానమునందు పండితుడై యున్న తెనవుతుంగాంచి తండ్రి ఆచ్ఛాదేశోక్తి.

36. తద్గుణాలంకారము. స్వగుణము విడిచి అన్యగుణస్వీకారము నభివర్ణించుట.

ఓచెలీ! నీముక్కుపోగునందలి ముత్యము పద్మరాగమణివలె నున్నయది ఎందులకన అధరరక్తిమను స్వీకరించుటఁ బట్టిగదా!

37. పూర్వరూపాలంకారము- తన స్వభావగుణము పోగొట్టి వచ్చిన అన్యగుణము మరల స్వభావమునొందుట. ఉ॥ శ్రీరామమూర్తీ! ధవళదేహుఁడగు శేషుఁడు శివకంధరముజేరి తన్నైల్యంబు నొందియు నీకీర్తిచే మరల ధవళదేహుఁడయ్యె.

38. విషమాలంకారము— కానొక్కటి తలంచిచేయుచో దైవవశమువలన అనిష్టము సిద్ధించుట. ఉదా॥ ఎలుక భక్ష్యాశచే సర్పపేటికను గొఱికి తలదూర్చి సర్పముచే భక్షింపఁబడియె.

39. భావికాలంకారము- భూతభవిష్యత్కాలములయందలి సమాచారము,వర్తమానకాలంబుగాఁ జెప్పుట.

ఉదా॥ దేవదానవులుచేసిన యుద్ధచారిత్రము వినుచో బ్రత్యక్షముగ జరుగుచున్నట్లు తోచెడు.

40. నిరుక్తిరలంకారము. యౌగిక నామమునందలి అవయవార్థమువలన అర్థాంతర పరికల్పనఁజేయుట. ఉదా॥ చంపుర్ఁడా! నిష్కారణంబుగ విరహిణీ స్త్రీలను బాధించుట నీకు సహజమే. ఎందుకన దోషాకరుఁడను పేరు సార్థకము గావించెదవు.
దోషాకరుఁడు-రాత్రివెలుంగువాఁడు. దోషములకుఆకరమైనవాఁడు- అని అర్థద్వయము.

41. పరితిషేధాలంకారము. మునుచేసిన కృత్యము పరిహీన గర్భితమగునట్లు తద్వ్యతిరేకమగు చమత్కారవాక్యము. ఉదా॥ ఓకపుసీ! ఈయుద్ధము, నాఁటి పాచిక లాడినయట్టిది గాదు. వాఁడిగలబాణముల క్రీడనమని తలంపుము.

---

# షష్ఠపరిచ్ఛేదము-

---

## వాక్యలక్షణము.

1. వాక్యం బనఁగా - భావపూర్తిగలిగి సమాపక కారక క్రియలలో నొక్కటితోఁజేరిన పదసమూహము.

2. వాక్యంబున వ్యాపార మెఱిఁగించు పదము క్రియయనియు, తద్వ్యాపారంబున కాశ్రయంబగు పదము కర్త యనియుం జెప్పఁబడును.

ఉ॥ చంద్రుఁడు ఉదయించెఁ,
చంద్రుఁడు-కర్త. ఉదయించెఁ - క్రియ.

3. వాక్యమందలి క్రియయొక్క ఫలమున కాశ్రయంబగునది కర్మ నాఁబరగు. ఉ॥ రాముఁడు రావణుని గొట్టుచున్నాఁడు.

4. వాక్యంబునందుఁ దక్కినపదంబులన్నియును ఇమ్మాటితో సంబంధించి యుండందగు.

5. వాక్యంబునందుఁ కర్తకుగల * లింగపురుషవచనములే క్రియకు నయితము నుండవలయు.

ఉ॥ రాముఁడు వచ్చుచున్నాఁడు.
మీరు వచ్చితిరి.
నేను వచ్చుచున్నాను.

6. ఏకవచనాంతంబులగు అనేకపదంబులు కర్తలగుచో క్రియ బహువచనాంతంబ యగు.

ఉ॥ రాముఁడును లక్ష్మణుఁడును వచ్చిరి.

7. భిన్నవచనంబులగు పెక్కుపదంబులు కర్తలగుచో నయితము క్రియ బహువచనాంతంబ యగు.

ఉ॥ రాజును అతని కుమారులును బోవుచున్నారు

8. భిన్నపురుషులుగల అనేక పదంబులు కర్తయగుచో కర్తృవాచకంబునం దుత్తమపురుష యుండునేని, ఉత్తమ

---

* మధ్యమోత్తమ పురుషలయందు లింగభేదములేమిగావున పుంనపుంసకయందు మాత్రమని యొఱుంగవది.

పురుషగాను, లేనిచో మధ్యమపురుషగాను క్రియ యుండఁదగు.

ఉ॥ నీవును నేనును వాఁడును వచ్చితిమి.
నీవును వాఁడును వచ్చితిరి.

9. మహా దమహాదర్థంబు లగు పదంబు లేకక్రియాన్వితంబు లగునేని కడపటి పదము ననుసరించి క్రియ నిడందగు.

ఉ॥ ఏవాని బంధుమిత్రులు జీవధనంబులును డప్పిఁజెందును. మాతఱకు వేదమునకు ధర్మంబులకును పరములగు గురుశాస్త్రులాభములు లేవు.

10. భూతతద్ధర్మార్థకములయందు తిర్యగ్జడంబులగు బహువచన కర్తలకు క్రియ ఏకవచనంబుగను నుండఁదగు.

ఉ॥ చిలుకలు రంజిల్లెఁ, చిన్నపిల్లలు విలసిల్లెఁ
భద్రిలక్షణావళులవి సఫలంబులగునె.

11. మధ్యమోత్తమపురుషలగు సర్వనామకర్తలకు కారకక్రియ వచ్చుచో ఏకవచనంబున అవు, అను, బహువచనంబున అరు, అము వర్ణకంబులు జేర్పఁబడును. ఉ॥
ఏ॥ నీవు యోగ్యుఁడవు, నేను స్నేహితుఁడను.
బ॥ మీరు యోగ్యులరు, మేము స్నేహితులము.

12. కర్మణిప్రయోగంబున లింగపురుషవచనములయందుక్రియ కర్మ ననుసరించియుండు.

ఉ॥ రాజుచేత శత్రువులు జయింపఁబడిరి.
ఈశ్వరునిచేత భూమి సృజింపఁబడెను.

13. ద్వికర్తృక ప్రయోగమున్నందు క్రియ ప్రయోజకకర్త ననుసరించి యుండు.

ఉ॥ రాజు భటులచేత శత్రువులను గొట్టించెన్

14. వాక్యమునందు సాధారణంబుగ కర్త కర్మ క్రియలు వరుస నుండఁదగు.

ఉ॥ ఈశ్వరుఁడు సర్వలోకములను సృజించెను.

15. పద్యకావ్యమునం దీవిధి బహుళకంబు.

ఉ॥ పతిం బతి వాయనోవఁడు.

16 కర్మకు మాఱుగా నొకవాక్యంబు వచ్చునెడల ఆది కర్తకు ముందుండఁదగు.

ఉ॥ ఓర్వనితనము మంచిదికాదని పెద్దలు చెప్పుదురు.

17. క్రియ సాధారణంబుగ వాక్యాంతంబున నుండఁదగుఁ అన మాపకక్రియలన్నియును సమాపకక్రియకు ముందుండవలయు.

ఉ॥ రాజు సంతోషించి కరుణార్ద్రదృష్టిఁజూచి యిట్లనియె.

18. నామవాచకము
సర్వనామము
భావార్థకము
వ్యతిరేక భావార్థకము
తుమున్నార్థకము
విశేష్యవాక్యము
} వీనిలో నేదైవను కర్తగా నుండును. అప్పు డయ్యది ప్రథమా సమంబగు.

ఉ॥ నామ - సూర్యుఁడు ప్రకాశించుచున్నాఁడు.
సర్వ - వాఁడువచ్చెన్.

భావా - చదువుట మంచిది.

వ్య-భా - క్రియముగఁ బ్రవర్తింపమి వెక్కఁజెడు గులను కలుగఁజేయుచున్నది.

తుము - చేయకుండ నగుని నీవు.

విశేష్యవాక్య - మనుజుఁడు ఉపకారము జేయవలసినది క్రియము.

19. నీతివాక్యములు, పరిహ్నకుఁజెప్పు నుత్తరము, పార్థనార్థక విధ్యర్థకంబులు, మధ్యమోత్తమ పురుషక్రియలు, వీని యందుఁ గొన్నియెడల కర్తృపదంబు లోపంబయ్యుఁ గొఱఁత తోఁపదు.

ఉదా॥ నీతి. అన్యతము వచింపరాదు.

పరిహ్న. (అతఁడు వచ్చెనా?) వచ్చెను.

పా-వి. త్వరగా బొమ్మ. చక్కఁగాఁజదువుము.

మ-ఉ. నాకోరిక యీడేర్చితివా మేలయ్యెను. లేదా ఇంతిరు నాయదృష్టమని యెంచుకొనియెదను.

20. బహువాక్యంబు లేకకర్తృకంబు లగునేని కర్త పరిథమ వాక్యంబున మాత్ర మున్నఁజాలు.

ఉ॥ బుద్ధిమంతులు రానిదాని కెదురుచూడరు. పోయిన దానికి వగవరు. విపత్తుపచ్చినప్పుడు విలాపపడరు.

21. కర్మణియందు కర్తృవాచకంబు వికల్పంబుగ లోపంబు.

ఉ॥ ఈపట్టణము వెక్కఁదినంబులకు ముందుఁ గట్టఁబడియె.

22. సకర్మకక్రియలు రెండువిధంబులు. కర్తృర్థకము, కర్మార్థకము అని.

23. కర్తృస్థకమునందు కర్మ ద్వితీయావిభక్తి, కర్మార్థకము నందుఁ బ్రథమావిభక్తిగా నుండఁదగు.

24. కర్తృర్థకంబులయందు పూర్వోక్తకర్తృయోగ్య వాచకంబు లన్నియుఁ గర్మకం జెల్లును.

ఉదా॥ నామ. రాముఁడు భూమిని పాలించెఁ

సర్వ. ఈశ్వరుఁడు నిన్ను రక్షించుఁగాక

భా. వచ్చుటయును బోవుటయును గనఁగలేక సహజము లనుచుఁ.

వ్య. భా. నారామిని ఎవరును విచారింపలేదు.

తు. నేను చదువఁగోరెదను.

వాక్యము. నేరముచేసినవాండు శిక్షింపబడుఁదురని యెల్లవా రెఱుఁగుదురు.

25. కర్మార్థవాక్యములయందు తుమున్నార్థకముదక్క తక్కినవన్నియుఁ గర్మకఁజెల్లును.

26. అకర్మకక్రియలు ణ్యంతమునందు సకర్మకము లయ్యెడు. ఉ॥ వాఁడు వచ్చెఁ, వాఁడు వానిని రప్పించెఁ.

27. కొన్నియకర్మకక్రియలు కర్తృర్థకమునందే కర్మఁ జూపఁబడు. ఉ॥ వాఁడు నిదురించెఁ.

28. అది కొన్నిచోట్ల ప్రథమాంతంబై యుండు. ఉ॥ వాఁడు వండితుఁడయ్యెఁ.

29. జడవాచకము కర్మయగుచో నది ప్రథమావిభక్తిగ నుండు. ఉ॥ బాలుఁడు పుస్తకము చదివెఁ.

30. కొన్నిక్రియలు కర్మద్వయంబు నపేక్షించు. ఉ॥ తండ్రి కుమారుని విద్యావంతునిఁ జేయవలయు.

31. కొన్ని సకర్మక క్రియలకు సయితము కర్మ యనావశ్యకంబు. ఉ॥ వాఁడు చక్కఁగాఁ జదువఁగలఁడుగాని వాఁడులేఁడు.

32. వాక్యంబు మూఁడు విధంబులు లఘువాక్యము, అలఘువాక్యము, క్లిష్ట వాక్యము అని.

33. ఒక్క క్రియయు, నొక్క కర్తయుఁ గలిగినది లఘువాక్యము నాఁబడు. ఉ॥ చందుఁడు ఉదయించెఁ

34. అనేక లఘువాక్యము లొకటిగఁజేసినది యలఘువాక్యము నాఁబడు. ఉ॥ చెట్లు పువ్వుపూచి కాయకాచును. వానకురిసినదిగాన పయిరుపండినది.

35. కొన్ని విశేషణావ్యయక్రియలును ఒకసమాపక్రియయును గలది క్లిష్టవాక్యము నాఁబడు.
ఉ॥ నేను వచ్చినవెనుక నీవు పొమ్ము.
ఆసంగతి వాఁడుచెప్పగా నాకు తెలిసినది

36. అందు సమాపక్రియయు, దానికర్తయుఁజేరి ప్రధాన వాక్యమనియు, దక్కినవి యుపవాక్యము లనియుఁ బేర్కొనఁబడును.

37. ఉపవాక్యములు నాలుగువిధంబులు.

1. విశేష్యోపవాక్యము
2. నామవిశేషణోపవాక్యము

3. క్రియావిశేషణోపవాక్యము
4. ఉపమానోపవాక్యము అని

38. విశేష్యోపవాక్యము– విశేష్యముయొక్క లక్షణము గలి పరిధానవాక్యమం దేపదంబుతోనైన సంబంధించి యుండు. ఉ॥ నేరము చేసినవాండు శిక్షింపఁబడుదురు

నుట ఎల్లవారికి స్పష్టము. నేరముచేసినవాండు శిక్షింపబడుదురని ఎల్లవా రెఱుఁగుదురు.

39. ఇది పరిథమ ద్వితీయాంతము లగునపుడు పరిధానవాక్ కర్తృకర్మస్థానములం బొందు.

40. నామవిశేషణోపవాక్యము- విశేషణక్రియానమన్వితఁ పరిధానవాక్యమందలి యొక విశేష్యంబునకు గుణ వాచకంబైయుండు.

ఉ॥ పెద్దలమాటలను వినఁ బాలుఁడు వృద్ధిఁబొందును. దీనికి బరిత్యేకకర్తయుండదుగాన బరిధానవాక్యకర్త అధ్యాహార్యంబుగఁ దెచ్చుకొనవలయు.

41. క్రియావిశేషణోపవాక్యము- పరిధానవాక్యమందలిక్రియతో నన్వయించునది. దీని అంతమునందు అవ్యయకీ యలుగాని, తద్ధాద్యవ్యయములుగాని రానగు.

ఉ॥ దైవంబు పరితికూలంబయినం బురుషకారంబె వ్యర్థంబై చను. దొనఁగు పొనఁగినపుడు నీవు స్వాకార్య ముపేక్షించితివి.

12. ఉపమానోపవాక్యము- పరిధానవాక్యంబుగాకు పరిమాణం బెఱింగించునది.

ఇందుఁ గొన్నియెడల కర్త కర్మ క్రియలలో నేదైన లోపము నుండు.

కర్తృలోప - ఉ॥ బుద్ధిమంతుఁడు విద్య నపేక్షించినట్లు ద్రవ్యము నపేక్షింపఁడు.

క్రియలోప - ఉ॥ సేవావృత్తి మానమునువలె యాచనావృత్తి సమస్తగౌరవము నపహరించును.

కర్మలోప - ఉ॥ కమలములను భాస్వితసూర్యుఁడు వికసింపఁ జేయునట్లు, సాయాహ్నభానుఁడు ముకుళింపఁ జేయును.

సంపూర్ణము.

3/1808